అదృష్టదీపిక.



గ్రంథకర్త

గాడేపల్లి సూర్యనారాయణశర్మగారు.



ప్రకాశకులు


సన్ లైటు బుక్కుడిపో, బుక్సెల్లర్సు

మెయిన్ రోడ్డు, రాజమండ్రి.

శ్రీ చింతామణిప్రెస్, రాజమండ్రి.

1930


విషయసూచిక.



విషయము	పుట.

అదృష్టదీపిక.

గౌళిశాస్త్రము



బల్లిపడుటకు ఫలములు

తలమీద బల్లి పడినయెడల తప్పకుండా కలహము వచ్చితీరును. మొగముమీదపడినయెడల దూరమునగల తమబంధుశ్నేహితులజాడ నగును కన్నుకు మధ్యభాగమునందు బడినయెడల తాను సేవించుచున్న యజమానియనుగ్రహమునకు పాత్రుఁడగును. పెదవిపైనిబడినయెడల అధికలాభముకలుగును. యెడమప్రక్క చెవిపై బడినయెడలసుఖమునన్ను

భవించువాడగును. యెడమ నేత్రము మీదనైన చెరసాల ననుభవించు వాడగును గడ్డముమీద బడినచో నధికారులచే దండింపబడును. ముక్కుమీదనైనచో సౌఖ్యము బొందువాడగును నోటిమీ దబడిన భయమునొందువాడగును. కంఠమునందైనచో తనకుగల శత్రువులు నశింతురు. దక్షిణభుజముమీదబడిన ఆయువు, ఆరోగ్యము అభివృద్ధి జెందును. వామభుజముమీదనైన స్త్రీసంభోగముకల్గును, కుడిచేతిపై బడిన హాని. యెడమచేతిపై బడిన కీర్తి శిశ్నముమీద దరిద్రము రొమ్మునన ధనలాభము కడుపుపై బడిన ధనధాన్యలాభము తొడమీద బడిన తల్లిదండ్రులకరిష్టమును మోకాళ్లమీదబడిన శుభమగును కాలిమణికట్టులపై బడిన శుభమును, పాదములపై బడిన ప్రయాణమును కలిగితీరును. చన్నులమీదబడిన పాపమును, ముడ్డిమీదనైన శుభమును గోళ్లపైనైన ధననాశనమును. వెంట్రుకలమీదబడిన మృత్యుభయమును లలాటముమీదబడిన పట్టాభిషేకమును పీపుమీదబడిన ధననాశమును కాలివేళ్లమీదబడిన భయమును శరీరమునంతటను ప్రాకిన యెడల దీర్ఘాయువును కలుగును ఈపై ఫలములే తొండ(ప్రాకిన యెడల చూచు కొనవలయును.

బల్లిపలుకుల శుభాశుభ ఫలములు.

సోమవారమున తూర్పునపలికిన ధనము. ఆగ్నేయమున కలహా ము దక్షిణమునపగ. నైఋతిని విరోధము పడమర రాజదర్శనము. ఉత్తరమున వస్త్రలాభము ఈశాన్యమున శుభము ఊర్ధ్వభాగంబున అశుభము అధోభాగంబున ఐశ్వర్యము.

మంగళవారమున తూర్పునపలికిన సంపద ఆగ్నేయమున బంధు లాభము దక్షిణంబున వ్యసనము నైఋతిని శత్రునాశము పడమర

కార్యసాధనము వాయవ్యమున దూరదేశవార్త దెలియుట ఉత్తరమున భయము. ఈశాన్యమున లాభము.


బుధవారమున తూర్పునబలికిన సంతోషము. ఆగ్నేయమున ద్రవ్యలాభము. దక్షిణమున జాడ్యము నైఋతిని బంధుహాని. పడమర భయం. వాయువ్యయమున ధననాశనము ఉత్తరమున శుభము ఈశాన్యమున కార్యహాని ఊర్ధ్వభాగంబున కార్యసాఫల్యము అధోభాగంబున ధనలాభము.

గురువారమున తూర్పున బల్లిపలికినయెడల అశుభముఆగ్నేయమున బంధులాభము దక్షిణమున ధనలాభము నైఋతిని కార్యలాభము పడమర నష్టము వాయువ్యమున శుభము. ఉత్తరమున కార్యసిద్ధి. ఈశాన్యమున సుఖము ఊర్ధ్వభాగమున కలహము. అధోభాగమున కలహము.

శుక్రవారమున తూర్పున బల్లి పలికినయెడలశుభము ఆగ్నేయమున ఆభరణలాభము, దక్షిణమున బంధుదర్శనము నైఋతినిశుభము పడమర సంతోషము వాయువ్యమున కలహము. వస్తులాభము. అధోభాగమున అశుభము.

శనివారమురోజున తూర్పున బల్లి పలికినయెడల శుభము. ఆగ్నేయమున చందనద్రవ్యలాభములు దక్షిణమున రాజదర్శనము. నైఋతిని రోగము. పడమర ప్రియవార్త దెలియుట. వాయువ్యమున భయము, వస్త్రలాభము. ఉత్తరమున ధనలాభము. ఈశాన్యమున చోరభయము, ఊర్ధ్వభాగమున కార్యహాని, అధోభాగమున కార్యసిద్ధి,

ఆదివారమున తూర్పున బల్లి పలికినయెడల భయము. ఆగ్నేయమున పలికినయెడల అశుభము. దక్షిణమున సుఖము. నైఋతిని బంధుదర్శనము. పడమర బంధుదర్శనము, ఉత్తరమున లాభము. ఈశాన్యమున జయము. ఊర్ధ్వభాగమున లాభము. అధోభాగమున కార్యసిద్ధియు కలుగును.



శ్రీ

వాస్తు వివరము.



వాస్తుపురుషక్రమంబులు.

వాస్తుపురుషుడు భాద్రపదమాసము మొదలు కార్తీకముఆఖరు వరకు తూర్పువైపు తలనుంచి శయనించును. మాఘశీర్ష్యము మొదలు మాఘమాసము ఆఖరువరకు దక్షిణదిశగా తలనుంచికొని నిద్రించును. ఫాల్గుణము మొదలు వైశాఖమాసముఆఖరువరకు పశ్చిమదిసనుతలనిడి నిద్రించును. జ్యేష్ఠము మొదలు భాద్రపదమాసమువఱకు నుత్తరముగ తలనుంచి నిద్రించును.

వాస్తుపురుషుని పాదములున్న దిక్కును, వాస్తుపురుషునిచూపుకు గనపడుదిక్కునను గృహంబులను కట్టక శిరంబును వీపును నున్న దిక్కున గృహంబులను కట్టవచ్చును.

శల్యవాస్తు.

సీ. భూశోధనము లేక • బూనిగృహంబులు
గట్టియుండిన జెందు • నష్టిఫలము
దెలిపెద బశువులు గలిగియుండియు నిండి
బాడిలేకుండిన • బాలశల్య
ములు దూర్పుదెసనుండు • నిలవతు లేపోద్దు
నాగృహంబును చేయ • నశ్వశల్య
మాగ్నేయమూననుండు • నహరహంబును జ్వర
తాపము గల్గిన • దంతిశల్య

ములు నుండు దక్షిణ ♦ మ్మున ఋణమ్ములచేత
నుడివడియుండిన ♦ నూకరమ్ము
శల్యములుండు రా ♦ క్షస దిక్కునను నప
మృత్యుహోమంబులు ♦ మించెనేని
వృషభశల్యములుండు ♦ వేగ పశ్చిమమున
గ్రామంబులో బ్రజ ♦ కలహమునంది
యూరు వెళ్ళుమటంచు ♦ కోరిన గార్దభ
శల్యము లారుత ♦ స్థలమునుండు
సర్వనాశనము ద్ర ♦ వ్యము గల్గినను మేష
శల్యము లుండు నై ♦ శ్రవణు దెసను
పొరుగు లెప్పుడు జాల ♦ కోరుచుండున
నీశాన్యమున గుక్క ♦ యెముక లుండు
నింటిలో గలహంబు ♦ లేపొద్దు గలిగిన
నట్టింటనుండును ♦ నరుని శిరము
ఇది విచారింపవలసిన నట్టిచోట్ల
నారు జానలపొడవున ♦ నంతలోతు
ద్రవ్వి యవి దీసివేయ గ ♦ ర్తకు లభించు
నాయురారోగ్యభాగ్యంబు ♦ లంబుజాక్ష.

తాత్పర్యము—పశువులు సమృద్ధిగాగలిగియు పాలీకున్న నా యింటి తూర్పుభాగమున బోలురయొక్క యెముకలున్నవని యెరింగ వలయును ప్రభువు సేవకునిపై యెల్లప్పుడు కోపించుచుండినయెడల ఆయింటిలో ఆగ్నేయభాగంబున గుఱ్ఱముయొక్క యెముకలున్నవని యెఱుంగవలయును. ఎప్పుడున్ను యింటియందున్నవారు జబ్బుచే బాధ పడుచుండినయెడల ఆయింటిలో యేనుగ యెముక లున్నవని తెలియ నగును. యింటి యజమానిని యెల్లప్పుడు అప్పులవారుబాధించు

చుండిన యెడల ఆయింటి నైఋతిదిక్కున పంది యెముకలున్నవని తెలుసుకోవలెను. ద్రవ్యలాభము కలిగియు, వెంటనే తన చేతులనుండి జారిపోవుచున్న ఆయింటి కుత్తరదిశయందు మేకయొక్క యెముకలుండియుండును ఏయింటివా రిరుగుపొరుగులవారితో అనవరతము దెబ్బలాడుచుందురో ఆయింటి కీశాన్యదిగ్భాగంబున కుక్కయెముక లుండియుండును ఏయింటియందు కలహము లధికముగా యుండునో ఆయింటిలో మధ్యను నరుని శిరంబుండితీరును. ఆయెముకలను తీసే విధానమెట్లనగా ఏదిక్కున యెముకలుండునో ఆదిక్కున ఆరుజానలు త్రవ్వి చూచిన యెడల యెముకలు కాన్పించును. ఆయెముకలుతీసివేసిన యెడల గృహమునందు నివసించువారి కాయురారోగ్యభాగ్యంబులు కలుగును

వాస్తు సారసంగ్రహము



శ్రీ

స్వప్న భాగము.

—):o:(—

స్వప్నంబున రెండువిధంబులు. అవి దుస్స్వప్నంబులనియు, సుస్వప్నంబులనియువాడుక. స్వప్నంబులు శకునంబులవలెగాక భావి ఫలమును సూచించునవై యున్నవి. ఇందన్నియు శుభాశుభములను తెలియచేయునవియని యనుకొనుట లోకవిరుద్ధము. అందు పగటికలల యందును, జాడ్యగ్రస్తుడై యున్నప్పుడును, నిద్దుర రానపుడును ఒకవస్తువును గూర్చి మనంబున చింతించి దానినే కలలోగాంచుటయును, భీకర దృశ్యమునుగాంచి నిద్రావస్థజెందినతోడనే ఆమాదిరినే కలగని చింతించుదానికిని ఫలంబులు లేవు.

స్వప్నములకు ఫలములు.

స్వప్నమువచ్చిన సమయము ననుసరించిసమయానుకూలంబులగు ఫలంబులు గలుగుచుండును. మొదటిఝామున నే, కలవచ్చినయెడల అదిజరుగుటకొకసంవత్సరముపట్టును. రెండవజామున వచ్చినస్వప్నము ఎనిమిది మాసములలో జరిగితీరును. మూడవఝామునకలిగినస్వప్నము ఆరుమాసములలోనను, నాలుగవఝామున వచ్చినస్వప్నము మాసము లోనను సూర్యుడుదయించకపూర్వము కలిగినస్వప్నమునకు వారము దినములలోపలను శుభాశుభ ఫలంబులు గలుగుచుండును.

కలలో తలిదండ్రులను, గురుతుల్యులను కులవృద్ధులను మొదలగువారినిజూచిన ధనధాన్యసంపద లభివృద్ధిజెందును.

తనకంటె చిన్నవారలజూచిన, శుభంబులు చేకూరును మిగుల పశివారలజూచిన మరియుమంచిది. చంటిపిల్లలను స్త్రీతనకలలోజూచినయెడల ఆమెత్వరలో రోగపీడితురాలై కలలో వేశ్యను అచ్చరలను జూచిన ధనహాని చేకూరును వివాహముగాని పడుచువేశ్యను అచ్చరలేమనుచూచినయెడల త్వరలో వివాహమగును వివాహమైన ఆమెయే ఆకలగనినయెడల సంపదగలుగును. ఆడదానిరూపముగలమగవానిని మనుజుడు కలలోగాంచిన ఆడవారివలన అతిసులభముగా మోసగింపబడును బోడితలగల వారలజూచిన దరిద్రము సంభవించును. విధవ కలలో కన్పించకుండుట యుత్తమము. బట్టతలగలమగవాడు కన్పించిన ధనలాభము. సుభిక్షము. పశిబాలురు కనిపించుట మంచిదియైనను యాబిడ్డలు మురికితోనున్నట్లుగాను, మురికిబట్టలను దాల్చినట్లుగాను కలలోకనిపించినయెడల నమ్మినవారివలన మోసముగలుగును. పిల్లలు మరణించినట్లుజూచిన నాపదలురానున్నవని యెరుంగవలయును తనస్నేహితుడొకడు ఆకస్మికముగాచచ్చుట కలలోచూచినయెడల శుభవర్తమానమొకటి తనకువచ్చిచేరును, పెండ్లిచా యూరేగుచుండుట గాంచిన సమీపస్తులలో యెవరోవకరు మరణించును. సమీపస్తులలో యెవరో మరణించినట్లుకలగనిన, వారెల్లరును సుఖముగనున్నట్లె వార్తదెలియును. తనకుతెలియని పరులెవరో మరణించినట్లు కలగనిన మరణమో యంతటికష్టమో రాగలదు.

తాను కులహీనుడైనటుల కలగనినచో యా మనుష్యునకు ధనలాభము కలుగగలదు. తనకన్నులే చెడిపోయినట్లు కలగనినచో స్నేహితులవలన మోసముకలుగునని తెలియనగును. తనకుచెవుడు సంభవించినట్లు స్వప్నముగాంచిన హితులుమోసగింప నున్నారని యెరుంగనగును. తనకు మతిలేనట్లు కలవచ్చినచో ధన పుత్రలాభములు కలుగ

గలవు అంగవికలత్వము నొందినట్లు కలగనుటకీడు. వికలత్వము నొందియు నావికలత్వము పోయినటులకలగని మేలుగలుగును. వికలాంగములు సరిచేసికొనుటకు ప్రయత్నించినటుల కలగనినకీడు వస్త్రహీనుడై తిరుగుచున్నటుల కలగనినకీడు మునుపటికంటె తానుబలముగలవానిగా కలగనిన నుద్యోగలాభము. తనచేతులపై వెంట్రుకలుండినటుల కలవచ్చిన కష్టములుకలుగును. రక్తమునుకలయందుజూచుటమంచిది. గాని తన శరీరములోనుండియే రక్తము కారుచున్నటుల స్వప్నముగనినకీడు. కత్తిమొదలగు సాధనముచే తగిలినదెబ్బల నుండి రక్తముకారుచుండుటకీడు ఇతరులను యీసాధనముచే గాయపరచినట్లు కలగనిన లాభముకలుగును తననెత్తిపైననే కొమ్ములు మొలచినట్లు కలగనిన యధికారముకలుగును. ఆకొమ్ములే యితరుల నెత్తిపైన మొలచినట్లుకలగనిన తనవారలు వ్యాధిగ్రస్తులగుదురు, తల మర్చ్వకొని యున్నట్లు కలగనుటలాభము.

తలవెంట్రుకలు చిక్కగానున్నట్లు కలలోజూచిన ద్రవ్యహాని. గడ్డము, మీసము పెరిగియున్నట్లు కలనుగాంచుట ధనాభివృద్ధి భయంబునుగొలుపు దృశ్యములను జూచుట కార్యసిద్ధి' దుఃఖించుచున్నటుల కలగనుటలాభము. ఇతరు లేడ్చుచుండినటుల జూచుట చెరుపు. స్నానంబుచేయుచున్నటుల కలగనుటవలన రోగపీడితుడగును. చలిచే తాను బాధపడుచున్నటుల స్వప్నమైన కష్టములుకలుగగలవు. తాను నిదురించుచున్నటుల కలగనుట ద్రవ్యలాభము. ఇతరులు నిద్రించుచున్నటుల కలగనుటవలన సుఖముగలుగును. ఇతరులతో దెబ్బలాడుచున్నటుల స్వప్నమైన కార్యసిద్ధి. వారల తానుబిలచినటుల కలగనిన ధనలాభము. వారిచే తాను చంపబడినటుల కలలో జూచిన మంచిది, తాను జైలులో నున్నటుల కలలోజూచిన లాభము ఇత

రులు జైలులో నున్నటులజూచిన తానే చెరసాలలో పడును. ఇత రులు ఉరితీయబడినటుల చూచిన లాభము. తాను స్నానముజేయు చున్నటుల కలవచ్చిన లాభము. స్నానముజేయునీరు వేడిగానున్న కష్టములు. నీరుయెంత వేడియెక్కువగానున్న నన్ని ఆపదలుయెక్కువ కలుగగలవు. నీరు సమశీతలముగానున్న మేలు చల్లగనున్నచో ధనలాభము. తాను చెఱువులో స్నానమాడుచున్నట్లు కలగనిన మంచిది. ఆచెఱువునీరు స్వచ్ఛముగనున్న లాభము. మురికిగనున్న నష్టము. నీరుయెంత మురికిగనుండునో నంతయెక్కువనష్టము. సింహము, పులి, తోడేలు మొదలగు క్రూరజంతువుల శిరంబులు తనకలలోగాంచుట మేలు. గాడిద, గుఱ్ఱము మొదలగు క్షుద్రజంతువుల శిరంబులు తనకున్నటుల కలగనిన ధనధాన్యములు ప్రాప్తించును. పశువులయొక్క శిరములబోలుశిరము తనకున్నయెడల, యాతడు దేశసంచారమొనరించును. తాను తపమాచరించుచున్నట్లు కలగనినయాతడు లోకోపకారి యగును.

ఇతరులుతనపై కోపపడినటుల కలగనినవారందరు తనకుమంచి స్నేహితులు కాగలరు. ఇతరులను తానుకొట్టినట్లు కలగనినవారలు తన్ను ప్రేమించు వారగుదురు.

భూసంబంధము — కాయగసరులతోడను, ఫలపుష్పములతోడనుం నిండియున్న తోటలయందు దిరుగుచున్నటుల కలగనిన భాగ్యములు కలుగగలవు. నేలయంతయు పచ్చనిపైరులతో నిండియున్నటుల కలగన్న మేలుయున్ను, ధనలాభమును కలుగును. తనయింటి దొడ్డియందే విశేషముగాబాదులు కాయలుయుండియున్నట్లు కలలో జూచిన మితిలేనియాపదలు కలుగును. తనయింటిపెరటియందు పూవులయెక్కులున్నటుల జూచినలాభము కలుగును.

తాను నడిచేభూమి యదరినట్లుగాగాని కంపించినట్లుగాగానీ గోచరించిన యాపదలుకలుగగలవు తలచుకొన్న కార్యము లనుకొన్నట్లుజయప్రదములు కానేరవు. భూకంపమువలన కొన్నిపట్టణములు నాశనమగుచున్నటుల కలలోగాంచుట కీడు.

పచ్చనగుచేలను గడ్డిమోపులను జూచుటమంచిది. ఎండినగడ్డి కనబడిన కీడుగలుగును. దుక్కిదున్నినభూమిలో తిరుగుచున్నట్లు కల వచ్చిన చో కలహములు ప్రాప్తించును.

పర్వతప్రాంతముల దిరుగుచున్నటుల కలగనుటకీడు. పర్వముల యందు దిరుగుచుండగా స్నేహితులుగాన్పించిన కీడుగలుగును పర్వతగుహాలనుండి సూర్యవేడిమి దగులనిస్థలముల కరుదెంచిన నాపదలు తొలగిపోవును. ఇల్లు కట్టుచుండగా చూచుటమంచిది ఆ కట్టుచున్నయిల్లు తనదే అయినయెడల ద్రవ్యలాభము కలుగగలదు ఎత్తగువ్రదేశములు తానుయెక్కుచున్నటుల కలగనిన నుద్యోగప్రాప్తి ఆయెత్తుప్రదేశములనుండియే క్రిందబడినటుల కలగనిన ద్రవ్యహాని ఉద్యోగనాశనముఁగూడ గలుగును చెట్టుపుట్టల నెక్కుచున్నటుల కలగనిన ద్రవ్యలాభ మచిరకాలములో గలుగగలదు పర్వతములపై కెగబ్రాకుచున్నటుల కలవచ్చిన ఆపదలు సంభవించును జాగ్రత్తగా దాని శిఖరము నెక్కినలాభము అట్లుజేయుటకు ప్రయత్నించి క్రిందబడిపోయినట్లు కలగనిన గొప్పనష్టము గలుగును ఉప్పు ప్రదేశములును, చవిటి పఱ్ఱలును జూచిన కీడుగలుగునని తెలియవలెను తెలుపురంగుగల వస్తువులుజూచిన కొద్దికాలములోనే లాభము గలుగును నల్లని వస్తువులుగాని, నల్లని భూములుగాని, చూచిన నష్టములు తప్పక కలుగును క్రూర జంతువులతోనున్న యరణ్యము కలలో జూచిన నాపదలు తప్పక కలుగును

జలసంబంధము—సుఖముగా సముద్రప్రయాణముచేసి చేరవల

సినచోటు చేరినటులకలగనిన నుద్యోగలాభముకలుగును స్వచ్ఛమైన నీరుండుప్రదేశముల చూచుటమంచిది మురికిగలనీరును మెుఱుపురం గుగలనీరును గల ప్రదేశములు కలలోగాంచిన తానుదలచు కార్యంబులునాశనమగును మురికినీటితో పాదములు కడుగుకొనిన టుల కలగ నిన కష్టములు తప్పకకలుగును నీరుత్రాగుచున్నటుల కలగనుటహాని నీటిని త్రాగుటకుముందు పుక్కిలించి యుమిసినటుల కలగనిన కష్ట ములువచ్చి తొలగిపోవును నిండిన చెరువుమధ్య తామర ఆకునందు భుజించుచున్నట్లుకలగన్న రాజ్యములభించును. కెఱటములు తరంగ ములులేని చెరువులజూచుటవలన మంచిది నీళ్ళయందు ఈదుచు న్నట్లు కలగన్న మంచిది శిరము నీటిలోముంచి ఈదుచున్నట్లు కలలో చూచిన కష్టములుకలుగుటకు ముందుసూచన అని తెలియవలెను. నీటిపైతలనుంచి సంతోషముగ ఈదుచున్నటుల కలగనిన విశేషలా భముకలుగును. నిర్మలమైన నీటిపై ప్రయాణము జేయుచున్నటుల కలగనుటమంచిది. తాను ప్రయాణముజేయు పడవకాని, నావకాని మునిగినయెడల కష్టముగలుగును

సీటిని మూటగట్టినట్లుకాని, పెద్దపనులునీటితో చేసినట్లుకాని కలలోగాంచినయెడల ఆపదలు తప్పకగలుగునని తెలియనగును

అగ్నిసంబంధము — కలలోఅగ్నిని అప్పుడప్పుడు చూచుచుండు వారు కోపముగలవారగుదురు. పొగలేనిఅగ్నిని జూచుటమంచిది. పొగయున్న నిప్పునుజూచుట ద్రవ్యహానియగును. బూడిద, బొగ్గులు మొదలగునవికాన్పించిన విచారముగలుగును. దీపమును పట్టుకొన్న టుల కలగన్న శత్రునాశనమగును. ఇతరులు పట్టుకొన్నటుల కల గనిన దనశత్రులు శిక్షనొందక తప్పించుకొన గలరు. దీపములు కాంతివంతములుగనున్నచో రోగప్రాప్తి. ఆరిపోయినట్లు కలలోచూ చుట గొప్పకష్టముకలుగును. తాను వెలిగించిన దీపములు ప్రకాశం

తము లైనచో సుపుత్రోదయ మగును వెలిగించిన దీపము మాటి మాటికి ఆరిపోవుచున్నటుల కలలో గాంచుట ఘోర విచారమునకు కారణమగును గృహములు పరశురామప్రీతియగునటుల కలగనినలాభము. ఇల్లు కాలు పొగచూచిన మంచిదికాదు ద్రవ్యహానికూడకలుగును తనయిల్లే కాలుచున్నటుల చూచిన గొప్పనష్టము ఇంటిలోనే పడకటిల్లు కాలుచున్నటుల కలవచ్చిన గృహ యజమాని మరణించునని తెలియవలెను

వంటయిల్లు కాలుచున్నట్లు కలవచ్చిన వంట జేయువారి కాపదలు మూడును. ఇంటియందలి ఏభాగము కాలుచూడిన ఆభాగమున పనిచేయువారికి రోగప్రాప్తి తన బంధువుల బట్టలు కాని, స్నేహితులబట్టలు కాని కాలుచున్నట్లు కలవచ్చినవారికి రోగప్రాప్తికలుగును. తనవస్త్రము తే అంటుకొనినట్లు కలగనిన తన కేజాడ్యము. తనచేయిగాని కాలుగాని, వ్రేలుగాని కాలుచున్నట్లు తానుదుర్మార్గములాచరింపబోవువాడగునటుల యెరుంగవలెను ఇతరులబట్టలాహుతి యగుచుండగజూచి తానార్పినట్లుకలగనిన పరులకుపకారము జేసినవాడగును. తాను పండుకొనియున్న మంచము కాలుచున్నట్లు జూచిన గొప్పనష్టము కలుగును. స్త్రీకి యీ కలవచ్చిన మగడుచచ్చుటో, లేక తానేగుచ్చుట యో లేక గొప్పరోగమో కలుగును. దేశమంతయు కాలినటులచూచిన తగులఅంటురోగములు దేశమునందంతటను వ్యాపించును. ధాన్యము రాశి బడుచున్నటులచూచిన పంట నశించును

గాలి సంబంధము—పరిశుభ్రమగు గాలిని పీల్చుచున్నట్లు కలగనిన లాభము. రోగులీకలగనిన రోగనాశనమగును. బంధుమరణమగును. పెనుగాలితోగూడిన వర్షమున్నట్లు స్వప్నమువచ్చిన వ్యావసాయదారునకుపంట నశించును ఇతరులకు గొప్పనష్టము. గాలి

లేక చిన్నచిన్న చినుకులు కురియుచున్నట్లు స్వప్నమువచ్చిన వ్యవసాయదారునకుమంచి లాభముగలుగును ఇతరులకుకూడ గొప్పలాభముకలుగును. గాలిచక్రము మొదలగునవానినిజూచిన కొన్నినష్టములుకలిగిన తరువాత లాభముకలుగును. పరిశుభ్రమగు వాయువునందాడుకొనుచున్నటుల కలవచ్చిన నభివృద్ధిగలుగును. దుర్గంధయుతమగు గాలి నిపీల్చుచున్నటుల కలగనిన రోగప్రాప్తి కలుగును

గగనసంబధము—నీలవర్ణాకాశమునుజూచిన లాభము కార్యసిద్ధి. శత్రులజయించి స్థిరకీర్తినార్జించువారగును. ఆకసము తెలుపువర్ణముతో కూడియున్నట్లు కలగనుట మాన్యము. నలుపువర్ణము మబ్బులుగల ఆకాశమును జూచుటవలన చేటుపుగలుగును. ద్రవ్యనాశనముకూడ గలుగును. శత్రువునకు పాదాక్రాంతుడగును. ఆకసంబున సంజకెంజాయలలముకొనినట్లు కలగనిని రోగప్రాప్తి వివాహముకానిపక్షులకు వివాహమగును. ధనవంతులకు ధననాశనము. వర్తకులకు వాణిజ్యములందు నష్టముకల్గును. అయిదురంగులతో కూడిన ఆకసమునుజూచుట మంచిది. ప్రకాశమానమగు సూర్యబింబమును జూచుటలాభము. ప్రచండతేజమును ప్రాగ్దిశయం దుదయించుచుండుటజూచిన లాభము, జయము. సూర్యుడు పశ్చిమదిశయం దుదయించుచుండుట జూచిన చెడుగు. సూర్యుడుదయించి క్రమక్రమముగా పైకెక్కు నటులజూచిన లాభము. రోగులకు ఆరోగ్యము. కన్యలకువివాహము. వర్తకులకు ద్రవ్యలాభము భూపాలురకు శత్రువులు జయింటయు గలుగును. సూర్యోదయము కలలోజూచిన స్త్రీలకు పుత్రోదయమగును. సూర్యమండలము ప్రకాశవంతమైన మేలు. సూర్యుడు గుడిగట్టినట్లుచూచుట చెడుగు నలుపుగల కారుమబ్బులు దిట్టముగ నావరించునట్లుచూచిన గొప్పఆపదలు రాగలవు సూర్యుడు నక్షత్రమువలె నేలపైబడుట, క్రిందకు దిగుటగాని ఇట్టియసాధ్యములనుకల

లోజూచుటచేత కీడు వాటిల్లును. తానున్న ప్రదేశమంతయు సూర్య రశ్మిచే నావరింపబడినట్లు కలవచ్చిన లాభముకలుగును అచ్చటచ్చట నీడలున్నట్లు కలగనిన కొన్నిఆపదలు రాగలవు యెండలో నడచుచు న్నట్లు కలగనిన గొప్పలాభము చెట్లనీడలో నడచుచున్నట్లు జూచిన కీడు గ్రహణముగల సూర్యుని జూచుట చెరుపు చోరులకు లాభము గర్భిణీస్త్రీలీ కలగన్న సుపుత్రుని బడయుదురు సూర్యమండలము ఎర్రగా నున్నట్లు కలగన్న హాని వచ్చును చోరులకు మంచిది

ఇతరులను కరచినటుల కలగనన బంధువులకు రోగప్రాప్తి తన బంధువులను కఱచినటులజూచిన ఇతరులకు హానికలుగును నక్కలను తోడేళ్ళను కలలో జూచుటవలన చెరుపుగలుగును

కోతులను కలలోజూచుటవలన కీడు తప్పక గలుగును తానొక కోతిని బెంచుకొనుచున్నటుల కలవచ్చిన తానుయితరులచే మోసగింప బడును, కోతులసహాయముచే తానింకొకరితో బోరుచున్నట్లు కల గన్న జయముకలుగును వానరములు తమలోతాము కలహించు చున్నటుల కలలో జూచుటమంచిది. మేకలను, గొఱ్ఱెలను జూచి నట్లు కనగన్న గొప్పలాభము గలుగును

గేదెలను, దున్నపోతులను కలలో జూచినట్లయిన కీడుకలుగును దున్నపోతును యెక్కినట్లుగాని ఎక్కి దక్షిణముగ బోవుచున్నట్లు కాని కలవచ్చిన తనకు అవసానకాలము సమీపించినదని తెలుసుకోవలెను

తెల్లఆవును జూచినట్లు కలగన్న మంచిది ఆవును తాను పాలు పితుకుచున్నట్లు కలగన్న జాడ్యము కలుగును గోవులను యితరులు పాలు పితుకుచున్నట్లు కలవచ్చిన కీడు గుఱ్ఱములను జూచినట్లు కల గన్న మంచిది, దాను గుఱ్ఱముపై స్వారీ జేయుచున్నటుల కలవచ్చిన యెడల బంధువుల దర్శనమగును, గుఱ్ఱముపై స్వారి జేయునపుడు క్రింద బడినట్లు కలగన్న నుద్యోగమునకు భంగముకలుగును యితరులు పడిపోయినట్లు కలగన్న తనకు లాభము

అదృష్టదీపిక

జా త క భా గ ము

జాతకచక్రనిర్మాణము

జాతకమనగా పుట్టినప్పటి సమయమని యర్థము ఆకాలమునకు ఖగోళమందు గ్రహస్థితియెట్లున్నదో లిఖించికొనుటయే జాతకచక్రము వ్రాయుట యనబడుచున్నది. ద్వాదశరాశ్యాత్మకమైన వర్తులరేఖయందు ఆయాగ్రహములే యేస్థానములందున్న వో పంచాంగరీత్యా తెలిసికొని జన్మసమయమునకు సరిగా యేరాశి యుదయించుచున్నదో గుణించి ఆనాడు నక్షత్రమెంత భుక్తిపడినదో కనుంగొని యందుమూలమున జననకాల మహాదశాశేష మెవ్వనిదో యెంతయో కనిపెట్టివ్రాసికొనుటయే జాతకచక్రము లేయుట యగుచున్న దిదీనిని రాశిచక్రమని పిలుతురు. ఈచక్రములోని గ్రహములస్థితి ననుసరించి అంశాచక్రము అరూఢచక్రము తరువాత షోడశవర్గులకు వచ్చు చక్రములను వేసికొని గ్రహములయొక్కయు లగ్నముయొక్కయు బలాబల శుభాశుభ ఫలముల నిర్ణయించుకొని ఫలనిరూపణ మొనర్చుటయే జాతకభాగపల నిప్రయోజనము క్రమముగా దానివివరమంతయు వివరించుకొందము

మా న ము లు.

60 విఘటికలు	1 ఘటిక
2 1/2 న్నర ఘటికలు	1 గంట
60 మినిట్లు	1 గంట
60 సెకండ్లు	1 మినూటు
4 నాల్గుపాదములు	1 నక్షత్రము
9 పాదములు	1 రాశి

12 రాసులు	1 చక్రము
60 విలిప్తలు	1 లిప్త
60 లిప్తలు	1 భాగ
30 భాగలు	1 రాశి
360 భాగలు	1 చక్రము
60 ఘటికలు	1 రోజు
24 గంటలు	1 రోజు
30 రోజులు	1 నెల
12 నెలలు	1 సంవత్సరము

గ్రహము	కాలము			
రవి	30 రోజులలో	1 రాశి	సవ్యమునను	జరుగును
చంద్రుడు	28 రోజులలో	1 రాశి		
కుజుడు	45 రోజులలో	1 రాశి		
బుధుడు	30 రోజులలో	1 రాశి		
శుక్రుడు	30 రోజులలో	1 రాశి		
గురుడు	12 మాసములలో	1 రాశి		
శని	30 మాసములలో	1 రాశి		
రాహుకేతు	18 మాసములలో	1 రాశి	అపసవ్యముగను	

జననకాలము.

మాతృగర్భమునుండి భూపతనకాలమే ప్రధానమైన ముహూర్తము. ఇది సాధారణముగా సరిగా దినగు గడియారములమూలమున్న దెలియదగినను పాదచ్ఛాయాదికములచేగూడ బగలుపరిష్కరించియు శిరోనక్షత్రాదికములచే రాత్రి సంస్కరించియు పంచాంగములలో నుండు సూర్యోగయ సూర్యాస్తమయ ఘంటా నిమేషాదికముల సహాయమున మునుముందు సూర్యోదయాది జననకాల ఘటికా విఘటికాదికస్వరూప మెంతయో నిర్ణయింపవలెను

లగ్నము.

పంచాంగములో నుదహరింపబడిన యాదినమునకు రవిస్థిత రాశి భుక్తియా రాశి ప్రమాణమునుండి తీసివైచి శేషమునకు తరువాత రాశులప్రమాణములు కలుపుచురాగా నెక్కడ జననకాల మిముడునో యదియే జాతకుని లగ్నము. ఆ విధముగనే తల్లగ్నభుక్తి యెఱుగ నగును.

నక్షత్రము - పాదము.

జాతకుని జననకాలమునకు నక్షత్రమేదియున్నట్లు పంచాంగము వలన తెలియుచున్నదో యా నక్షత్రమునకు అద్యంత ప్రమాణము కట్టుకొనవలెను.

ఇష్టనక్షత్రము పూర్వాపర దినములలో నెంతెంతయున్నదో దిన ప్రమాణమగు 60 ఘటికలలో నిష్టనక్షత్రమునుగాని పరలేకపూర్వ నక్షత్రమునుగాని తీసివేసియు మిగతవానితో గలిపియు నిట్టు బుష్యా ద్యంతముకని పెట్టి దానిని నాల్గింటభాగించిన పాదప్రమాణమును జనన కాలమునకు సరిగా నానక్షత్రమెంత భుక్తియైనదో గ్రహించి యద్దాని పాదప్రమాణముచే భాగించినచో వచ్చిన లబ్ధశేషము వచ్చినప్పుడెల్ల తరువాతయుంకెయే పాదసంజ్ఞగా నెఱుంగవలెను. ఇక్కడనే ఇష్టనక్షత్రముయొక్క జననకాల భుక్తశేషము గ్రహించి యుంచుకొనవలెను.

ద్వాదశభాగములుకల చక్రముగీసి యందు లగ్నము నుదహరించి నక్షత్ర పాదానుసారము చంద్రలగ్నము గ్రహించి యాచక్ర మందువ్రాసి,

పంచాంగములో జననకాలమునకు సరిగా నవగ్రహములు ఎక్కడ ఏనక్షత్రపాదమున నేరోజున బ్రవేశించినవో బాగుగావ్రాసి కొని యావివేకము మొదటిచక్రము ననుసరించి యాయా రాసులలో గ్రహములు లగ్నముకల రాశీ చక్రము తయారగును.

జాతకుని నక్షత్రమునకు ఋక్షాద్యంతమున క్షిపై ప్రసారణి ననుసరించియే గ్రహమహాదశయో దానివత్సర ప్రమాణమెంతయో చూచి ఋక్షాద్యంతమున కింత కాలప్రమాణముకాగా నక్షత్రభుక్త శేషమున కెంతయగునని త్రైరాశిక మొనర్చినచో జననకాల మహాదశా శేషవత్సర మాసదినాదికము లేతెంచును.

అంశా చక్రము.

లగ్నమును నవగ్రహములును రాశిచక్రములోనున్న రాశిభుక్తి ననుసరించి తత్తద్రాశి ప్రమాణములోనే యేనవమాంశలో నున్నవో గ్రహించుట యేయంశ మని సాధారణముగా వాడబడుచున్నది

ఇందులవిధానము.

మొదట పంచాంగమునుండి యెత్తివ్రాసికొన్న గ్రహస్థితి పట్టికననుసరించి గ్రహము అశ్విన్యాది ఎన్నవనక్షత్రమందున్నదో గ్రహించి తన్మూలమున అశ్విన్యాది మొత్తమెన్నవపాదమో తెలిసికొని దానిని 12 చే భాగించి శేషమును మేషాదిగా లెక్కించి వచ్చినరాశిలో నా గ్రహముంచవలెను.

ఇట్లు నవగ్రహములు నొక చక్రములో వ్రాసి జాతకోదయ లగ్నభుక్తి యిదివఱకే వ్రాసికొనియున్నది. ఆ రాశిప్రమాణములోనే నవమాంశమెంతయో గ్రహించి దానిచే లగ్నభుక్తిని భాగించగావచ్చిన లబ్ధసంఖ్యను పైయంకె శేషమువచ్చినచో లగ్న నవమాంశగా గ్రహింపవలెను. తరువాత నా సంఖ్యతో

మేషసింహ ధనుస్సులకు - మేషాదిగను

వృషభకన్యా మకరములకు - మకరాదిగను

మిథునతులా కుంభములకు - తులాదిగను

కర్కటకవృశ్చిక మీనములకు - కర్కటకాదిగను

లెక్కింపగా వచ్చిన రాశి యే యంశలోని లగ్నమగును. ఇందువలన పూర్ణమయిన యంశాచక్రము వ్రాయబడినదగును.

ఆరూఢ చక్రము.

1	లగ్నారూఢము	తను స్థానమునుండి
2	కోశారూఢము	ధన ...
3	వాహనారూఢము	మాతృ ...
4	మంత్రపదారూఢము	పుత్ర ...
5	దారపదారూఢము	కళత్ర ...
6	భాగ్యారూఢము	భాగ్య ...
7	రాజ్యారూఢము	రాజ్య ...
8	లాభారూఢ్యము	లాభ ...
9	ఉపపదారూఢము	వ్యయ ...

ఆయాభావాధిపతు లెన్నవరాశిలో నున్నారో ఆభావాధిపతి నుండి యెన్నవరాశిలో తదారూఢమన వ్రాసికొని యిట్లు నవారూఢములతోనున్న చక్రమే ఆరూఢచక్రము.

గ్రహస్ఫుటములు

పంచాంగరీత్యా జన్మకాలమునకు సరిగా గ్రహము తానున్న రాశియందు యెన్నిభాగములు లిప్తలు, విలిప్తలు భుక్తమైనదో తెలిసికొనుటయే గ్రహస్ఫుటము మొదటవ్రాసికొనిన పంచాంగానుసరిత గ్రహస్థితిపట్టిక ననుసరించి గ్రహ మెప్పుడాపాదమునందు ప్రవేశించినదో అప్పటినుండి జననకాలమునకు సరిగా యెన్నిభాగములులేకలిప్తలు గ్రహగమనము ననుసరించి నడిచియుండునోచూచి యట్లు మాసము ననుసరించి మొత్తము మేషాదిగా నెన్నిరాశులమీద యెన్నిభా

గలు, ఎన్నిలిప్తలు, ఎన్నివిలిప్తలు జరిగెనో యొకచో వ్రాసిన గ్రహ స్ఫుటమగును ఇట్లెలగ్నభుక్తినిబట్టి లగ్నప్రమాణములో నెన్నవభాగ లిప్త. విలిప్తలోనున్నదో గ్రహించినచో నది లగ్నస్ఫుటమగుచును కొనుచు.

8 షోడశవర్గా.

1 క్షేత్రము, 2 హోర, 3 ద్రేక్కాణము, 4 చతుర్ధాంశ, 5 సప్తమాంశ, 6 నవమాంశ, 7 దశమాంశ, 8 ద్వాదశాంశ, 9 షోడశాంశ, 10 వింశాంశ, 11 సిద్ధాంశ, 12 భాంశ, 13 త్రిశాంశ, 14 ఖవేదాంశ. 15 అక్షవేదాంశ, 16 షష్ట్యంశయు నీపదునారు షోడశవర్గులన బడును.

1 క్షేత్రము [30భాగములు]

గ్రహమున్న రాశికధిపతియే క్షేత్రాధిపతి

2 హోర (రా. 15 భా. 0

గ్రహమున్నలగ్నము రెండుభాగములుచేసి రాశులకు మొదటి భాగము రవిహోర-రెండవభాగము చంద్రహోరయనియు సరిరాశులకు మొదటికి చంద్రహోర రెండవదానికి రవిహోరయనియు తెలిసికొనవలెను.

3 ద్రేక్కాణము [10 భాగలు

గ్రహమున్న మూడుభాగములుచేసి గ్రహమేభాగలో నున్నదో గ్రహించి

1 భాగము గ్రహలగ్నాధిపతి,

2 ,, గ్రహలగ్నాత్పంచమాధిపతి,

3 ,, ,, నవమాధిపతి,

ద్రేక్కాణాధిపతులని యెఱుఁగనగును

4 చతుర్థాంశ (7—30—0)

గ్రహలగ్నము నాల్గుభాగములుచేసి గ్రహభుక్తి యే భాగమం దున్నదో గ్రహించి

ప్రథమకు—తల్లగ్నాధిపతి

ద్వితీయకు—తచ్చతుర్థాధిపతి

తృతీయకు—తత్సప్తమాధిపతి

చతుర్థకు—తద్వాదశాధిపతియు

చతుర్థాధిపతులు.

5 సప్తమాంశ [4, 17 18]

గ్రహలగ్నమేడు భాగములొనర్చి గ్రహమెన్నవభాగమో గ్రహించిచేసి యేరాశికారాశిమొదలుకొనియు సరిరాశికి తత్సప్తమ రాశి మొదలుకొనియు లెక్కించపగా వచ్చినరాశ్యాధిపతి సప్తమాధిపతి

6 నవమాంశ (3, 20, 0)

అంశాచక్రములో గ్రహమేరాశియందున్నదో దానియధిపతి యేనవమాంశాధిపతి.

7 దశమాంశ (3, 0, 0)

గ్రహలగ్నము 10 భాగములొనర్చి గ్రహభుక్తియెన్నవ భాగ మోచూచి గ్రహరాశి బేసిరాశినయైు నారాశిమొదలుకొనియు సరి యైన తన్నవమరాశి మొదలుకొనియు లెక్కించియు వచ్చినదధి పతి దశమాంశాధిపతి.

8 ద్వాదశాంశ (2, 30, 0,

గ్రహలగ్నము 12 భాగములుచేసి గ్రహభుక్తి యెన్నవభాగ

మో గ్రహించి మేషాదిగా లెక్కించగా వచ్చిన రాశికధిపతియే ద్వాద శాంశాధిపతి.

9 షూడశాంశ (1, 52, 30

పై ప్రకార మెన్నవభాగమో (16 భాగములలో, గ్రహించి

ఆరాశి	చరమైన	మేషాది	లెక్కించగా వచ్చిన రాశ్యాధిపతి
	స్థిర	ధనురాది	
	ద్విశ్వ	సింహాది	

10 వింశాంశ 1, 30, 0,

20 భాగములలో నెన్నవదోగ్రహించి

ఆరాశి	చరమైనచో	మేషాధి	లెక్కించగా వచ్చిన రాశ్యాధిపతి
	స్థిరమైన	ధనురాది	
	ద్విస్వ	సింహాది	

11 సిద్ధాంశ 1, 15, 0,

పై ప్రకారము 24 భాగములలో నెన్నవ దోగ్రహించి

యూరాశి బేసి—సింహాది

సరి—కర్కాటకాది లెక్కింపవలెను.

12 భాంశ 1, 6, 40

27 భాగములలో నెన్నవదో గ్రహించి గ్రహరాశి మొదలు లెక్కించి వచ్చిన రాశ్యధిపతి భాంశాధిపతి

13 త్రింశాశ 1, 0, 0,

3 భాగములలో నెన్నవదో గ్రహించి యూరాశి

బేసి——5 5 8 7 5 30 అయాభాగలకు

కు శ గు బు శు వారువారు అధి

సరి—— 5 7 8 5 5=30 పతులు.

శుభగుళికు

14 ఖవేదాంశ (0, 45, 0,)

40 భాగములలో నెన్నవదో గ్రహించి

బేసికి-మేషాది
సరికి-వృషభాది లెక్కించపగావచ్చిన రాశ్యధిపతి

15 అక్షవేదాంశ 0, 40, 0,

45 భాగములలో నెన్నవదో గ్రహించి యారాశి చరమైన మేషాది.

స్థిర—సింహాది లెక్కింపగావచ్చిన రాశి కధిపతి
ద్విస్వ—ధనురాది

16 షష్ట్యంశ 0, 30, 0,

పై ప్రకారం నరువది భాగములలో గ్రహభుక్తి కాని లగ్నభుక్తి కాని మెన్నవభాగమగునో గ్రహించి యారాశి బేసియైన మొదటినుండియు సరియైనచో చివరనుండియు క్రిందిపట్టికలోని ప్రణాళిక లెక్కించి చూచినయంశమే షష్ట్యంశ ఫలము

1	ఘోరాంశ	... 60	15	కాలాంశ	... 46
2	రాక్షసాంశ	... 59	16	ఆదిత్యాంశ	... 45
3	దేవభాగాంశ	... 58	17	అమృతాంశ	... 44
4	కుబేరాంశ	... 57	18	చంద్రాంశ	... 43
5	రక్షోగణాంశ	... 56	19	మృద్వంశ	... 42
6	కిన్నరాంశ	... 55	20	కోమలాంశ	... 41
7	భ్రష్టాంశ	... 54	21	పద్మాంశ	... 40
8	కులఘ్నాంశ	... 53	22	లక్ష్మ్యంశ	... 39

9 గరళాంశ	...52	23 వాగీశాంశ	...38
10 అగ్నిసంఘాంశ	...51	24 దిగంబరాంశ	...37
11 మాయాంశ	...50	25 దేవాంశ	...36
12 ప్రేతపురీశాంశ	...49	26 ఇంద్రాంశ	...35
13 అపాంపత్యంశ	...48	27 కలినాశాంశ	...34
14 దేవగణాంశ	...47	28 క్షితీశ్వరాంశ	...33
29 కమలాకరాంశ	...32	45 కాలరూపాంశ	...16
30 మందాత్మజాంశ	...31	46 సౌమ్యాంశ	...15
31 మృత్యుఆంశ	...30	47 మృద్వంశ	...14
32 కాలాంశ	...29	48 సుశీతలాంశ	...13
33 దేవాగ్న్యంశ	...28	49 దంష్ట్రాకరాంశ	...12
34 ఘోరాంశ	...27	50 ఇందుముఖాంశ	...11
35 ఆమయాంశ	...26	51 ప్రవీణాంశ	...10
36 కంటకాంశ	...25	52 కాలాగ్న్యంశ	... 9
37 శుధాంశ	...24	53 దండాయుధాంశ	... 8
38 అమృతాంశ	...23	54 నిర్మలాంశ	... 7
39 సంపూర్ణ చంద్రాంశ	...22	55 శుభాంశ	... 6
40 విషప్రదష్టాంశ	...21	57 అశుభాంశ	... 5
41 కలినాశాంశ	...20	57 అతిశీతలాంశ	... 4
42 ముఖ్యాంశ	...19	58 సుధాపయోధ్యంశ	... 3
43 వంశక్షయాంశ	...18	59 భ్రమణాంశ	... 1
44 ఉత్పాతాంశ	...17	60 ఇందురేఖాంశ	... 2

ఇట్లు నవగ్రహములకు లగ్నమునకుకూడ పదునారు వర్గులు కట్టి చక్రములు చేయవలసిన [అనగా 16కు - 13కు తప్ప అన్నిటికి) చోటనెల్ల నైచియాదు నంశాచక్రములోవలెనే యాయా గ్రహముల వ్రాయుచు లగ్నము ననుసరించుచు బూర్తిజేసి ఒక్కొక్కగ్రహము కు ఉచ్ఛ మిత్రక్షేత్రము లెన్నిటనో నీచ శత్రుక్షేత్రము లెన్నిటనో స్వక్షేత్రము లెన్నిటనో చూచి ప్రత్యేకపట్టిక తయారుచేసి ఉచ్ఛమిత్రము లెక్కడయునచో శుభాధికుడని యెఱుంగవలెను.

మఱియు నందు స్వక్షేత్రములైనచో

రెండు స్వవర్గము లైనయెడల పారిజాతాంశ

మూడు	,,	ఉత్తమాంశ
నాలుగు	,,	గోపురాంశ
అయిదు	,,	సింహాసనాంశ
ఆరు	,	పారావతాంశ
ఏడు	,,	సత్తమాంశ
ఎనిమిది	,,	ఐరావతాంశ
తొమ్మిది	,,	కుంకుమాంశ
పది	,,	వైష్ణవాంశ
పదునొకండు	,,	శివాంశ

గా నెఱింగి క్రమాగతముగ శుభాధిక్యత యూహించి యిట్లు నికరమైన శుభాశుభత్వ నిర్ణయ మొనర్చుకొనవలెను

అష్టకవర్గు

రాహుకేతువులుతక్క మిగత సప్తగ్రహములు లగ్నము కలిసి యెనిమిదియు నొండొరులకున్న స్థానవిశేషము ననుసరించి శుభాశుభానిర్ణయము నొనర్చుకొనుటయే యష్టకవర్గ నబడును

విధానము

ఈక్రింది పతకముల ననుసరించి యామెలి మరింటికి ఏడుచక్రి ములుగీసి యాపతకములోగల యంకెయున్న దిట్లలెక్కించి యచ్చోట బిందువును (సున్న) పెట్టుచువచ్చినచో నేడు చక్రములలో 12 రాశు లందు సున్నలుపడును మొత్తము ఆరాశికెంతెంత బిందువులున్న వో చేర్చి పెద్దచక్రమువ్రైచికొని రాశిచక్రములోనున్నట్లు నీగ్రహములుంచి బిందువుల మొత్తమువ్రైచినచో దామూపాహీసంఖ్యకంటె దక్కువ బిందువులున్నచోటనున్నగ్రహము భావముచెడినదనియు నెక్కుడున్న చోట రెండును శుభప్రదములనియు గ్రహింపనగును అదిగాక మొద టివచ్చిన 7 చక్రములలో నొక్కొక్కటి యొక్కొక్క గ్రహమునకు చెందియుండును గావున ఆబిందువుల న్యూనాధిక్యతలబట్టి జాతకునకు గోచార ఫలముండునని కూడ తెలియుచుండును

1 సూర్యాష్టకవర్గు

తానున్నరాశికి	1 2 4 7 8 9 10 11	లో	శుభుడు
కుజుడున్న	1 2 4 7 8 9 10 11		,,
శని	1 2 4 7 8 9 10 11		,,
గురుడు	5 6 9 11		,,
శుక్రుడు	6 7 12		,,
చంద్రుడు	3 6 10 11		,,
బుధుడు	3 5 6 9 10 11 12		,,
లగ్నము	3 4 6 16 11 12		,,

2 చంద్రాష్టకవర్గు

లగ్నమున	3 6 10 11	శుభుడు

కుజునిరాశి	2 3 5 6 8 10 11	,,
తానున్నరాశికి	1 3 6 7 10 11	,,
రవి	3 6 7 8 10 11	,,
శని	3 5 6 11	,,
బుధుడు	1 3 4 5 7 8 0 11	,,
గురుడు	1 4 7 8 10 11 '2	,,
శుక్రుడు	3 4 5 7 9 10 11	,,

3 బుధాష్టకవర్గు

శుక్రుని రాశికి	1 2 3 4 5 8 9 11 ను	శుభుడు
శని	1 2 4 7 8 9 10 11	,,
గురు	6, 8, 11, 12	,,
సూర్యుడు	5, 6, 9, 11, 12	,,
తానున్న	1, 3, 5, 6, 9, 10, 11, 12	,,
చంద్రుడు	2, 4, 6, 8, 10, 11	,,
లగ్నము	1, 2, 4, 6, 8, 10, 11	,,
కుజుడు	1, 2, 4, 7, 8, 9, 10, 11	,,

4 గుర్వష్టకవర్గు

కుజుడున్నరాశికి	1, 2, 4, 7, 8, 10, 11	,,
తానున్న	1, 2, 3, 4, 7, 8, 10, 11	,,
రవి	1, 2, 3, 4, 7, 8, 9, 10, 11	,,
శుక్రుడు	2, 5, 6, 9, 10, 11	,,
చంద్రుడు	2, 5, 7, 9, 11	,,

శని	3, 5, 6, 12	,,
బుధుడు	1, 2, 4, 5, 6, 9, 10, 11	,,
లగ్నము	1. 2, 4, 5, 6, 7, 9, 10, 11	,,

5 శుక్రాష్టకవర్గు

లగ్నమునకు	1, 2, 3, 4, 5, 8, 9, 11	శుభుడు
చంద్రుడు	1, 2, 3, 4, 5 8, 9, 11, 12	,,
తానున్న	1, 2, 3, 4, 5, 8, 9, 10, 11	,,
శని	3, 4, 5, 8, 9, 10, 11	,,
రవి	8, 11, 12	,,
గురుడు	5, 8, 9 10, 11	,,
బుధుడు	3, 5, 6, 9, 11	,,
కుజుడు	3, 5, 6, 9, 11, 12	,,

6 శన్యష్టకవర్గు

శని తానున్న రాశికి	3 5 6 11	,,
కుజుడు	3 5 6 10 11 12	,,
రవి	1 2 4 7 8 10 11	,,
లగ్నము	1 3 4 6 10 11	,,
బుధుడు	6 8 9 10 11 12	,,
చంద్రుడు	3 6 11	,,
శుక్రుడు	6 11 12	,,
గురుడు	5 6 11 12	,,

7 కుజాష్టకవర్గు

సూర్యునిరాశికి	3 5 6 10 11	శుభుడు
లగ్నము	1 3 6 10 11	
చంద్రుడు	3 6 11	
తానున్న	1 2 4 7 8 10 11	
శని	1 4 7 8 9 10 11	
బుధుడు	3 5 6 9 11	
శుక్రుడు	6 8 11 12	
గురుడు	6 10 11 12	

మొత్తపు బిందువులు.

రవి	48	బిందువులున్నవి.
చంద్రుడు	49	...
బుధుడు	54	...
గురుడు	56	...
శుక్రుడు	52	...
శని	39	...
కుజుడు	39	...
మొత్తము	337	బిందువులు.

భావమునకు దామాషాహి 28

గ్రహప్రత్యేక రాశిలో దామాషాహి వాని మొత్తములో 12 వ వంతు.

ఫలనిరూపణము.

ఇంతవరకు జాతకచక్రములను వివిధరీతుల వ్రాసికొనుటయు,

గ్రహములస్థితిననుసరించియెట్టిశుభఫలంబు కలుగుదురో తెలిసికొనియున్నాము ఫలము నిర్ణయించుటకు బూర్వము రాశిచక్రమునననుసరించి యే యే భావములు ద్యోతకము కాగలవో తెలియవలయును.

భావసాంకేతికములు.

1 లగ్నము హోర ఉదయాంతమః మూర్తి కల్య అద్యం శరీరం విలగ్నం.

2 ధనభావము వాక్ విత్త కుటుంబ నేత్ర ముఖ స్వకోశ కర్ణ ప్రయాణములు.

3 తృతీయ భ్రాతృ దుశ్చిక్యములు.

4 చతుర్థ-హిబుక బంధు అబ్ధ జల పాతాళ సుఖ వాహన మాతృవిద్యలు.

5 పంచమ పుత్రమంత్రి ఆత్మ బుద్ధి ప్రతాపములు.

6 షష్టి రిపు క్షత రోగములు.

7 సప్తమ-కళత్ర వివాహ జామాతృ కామ అస్త చిత్తోద్ధములు

8 అష్టమ - నిధన రంధ్ర పాప, మరణ అశ్రయ ఆయువులు

9 నవమ - సుకృత గురువు పితృ భాగ్య శుభ తపస్సులు.

10 దశమ మాన కర్మ రాజ్యవ్యాపార పుణ్య ఆస్పద వృత్తులు

11 ఏకాదశ - లాభ జయము శుభ భవములు.

12 ద్వాదశ - వ్యయ, రిఫః, అంత్య, నాశములు.

ఇట్లు లగ్నమునుండి 12 స్థానములు భావముల నామములు వివరింప బడుటతోడనే యాయా విషయముల చర్చ నాయా భావ సంబంధముగనే యుండునని గ్రహింపగలము.

గ్రహ బలములు.

మరియు గ్రహము తన ఆధిపత్యముగల స్థానమున నున్న యెడల స్వక్షేత్రమునందున్నదనియు ఉచ్ఛస్థానము, శత్రుస్థానము, నీచస్థానము, మిత్రస్థానము మొదలగు స్థానములందున్నయెడల నట్టి బలదౌర్బల్యము లొందుననియు దెలిసికొనవలసియున్నది. ఈక్రింది చక్రములవలన గ్రహముల స్థానగుణములు తెలియుగలవు.

ర గు శు కు	శ శు	ర
శు బు శ	శత్రు	ర
శు శ గు కు	గు ర	శు శ

ర కు	చ బు	శు బు శ కు చ గు
	సమ	కు చ గు బు
ర	చ కు	చ శు బు శ చ బు

శ	కు	శ
	మూల త్రికోణం	
ర బు	శు	గు

పై చక్రములో ర=రవి, చ=చంద్రుడు, కు=కుజుడు, రా=రాహువు, గు=గురుడు, శ=శని, బు=బుధుడు, కే=కేతువు, శు=శుక్రుడు గాను దెలిసికొని వారి వారి స్వక్షేత్రములు ఉచ్ఛస్థానములు నీచములు మిత్రస్థానములు, శత్రుస్థానములు, సమక్షేత్రములు, మూల త్రికోణములు గ్రహించి గ్రహములయొక్క బలాబలనిర్ణయము నొనర్చుకొనవలెను.

ఉచ్ఛాంగతుడైన గ్రహమన్నిటికంటె బలవంతుడుగను నీచంగతుడన్నిటికంటె దుర్బలుడుగను గ్రహించినమీదట స్వ, మిత్ర, సమ, శత్రు, నీచత్వములు దౌర్బల్యముకంటె నొకటి హెచ్చయి స్థానముల నెఱుగునది. మూల త్రికోణ మనునది స్వక్షేత్రము కంటెను నసుభస్థానమని తెలిసికొనదగును.

నైజశుభత్వములు.

శని, రాహుకేతువులు, కుజుడు, రవి, పాపునితో గూడిన బుధుడు క్షీణచంద్రుడు వీరు ఒకరికంటె నొకరు తక్కువ పాపులనియు, గురుడు శుక్రుడు పూర్ణచంద్రుడు ఒకరికంటె నొకరు తక్కువశుభులనియు దెలిసికొనదగును అనగా శని యత్యంత పాపిగాను గురుడత్యంత శుభునిగాను మన యీ జ్యోతిష శాస్త్రమునందెన్నుకొనబడుచున్నారు. కాని జాతకమందు గ్రహములు తామున్న రాశినిబట్టి ఉచ్చాదిబలము మిత్రాదిబలము తద్వైపరీత్యము నొందటయేగాకుండ శత్రువులతోగూడి కొంత బలహీనుడగుటయు మిత్రులతోగూడి బలవంతుడగుటయు. సూర్యునితోగూడి యస్తంగతుడై దుర్బలుడగుటయు శుభగ్రహ సంసర్గముతో కొంతశుభుడు కాజూచుట పాపునితోగూడి క్రూరుడు కాజూచుట మొదలగు విశేషములన్నిటి చేతను గ్రహబలము దాని శుభాశుభ ఫలప్రదత్వమును నిర్ణయించుకొనవలెను. షోడశవర్గులయందు అష్టకవర్గులోను ముఖ్యముగాన వాంశయందును గూడ గ్రహముల శుభాశుభత్వ నిర్ణయము పరిశీలించి తెలుసుకొనవలెను

గ్రహదృష్టి.

అన్యోన్యాశ్రయము కలసియుండుట వలన నొండొరుల నైజముల బట్టి గ్రహముల బలాబలములకు కొంత మార్పు వచ్చినట్లే గ్రహము లన్యోన్యము చూచినప్పుడుకూడ గొంత మార్పు ఒండొరింటిలో గల్గుచున్నది. సమస్త గ్రహములును తామున్న స్థానమునుండి 7వ స్థానమును బూర్ణదృష్టితో జూడగలరు ఇదిగాక కుజుడు అర్ధదృష్టితో 4ట పాదదృష్టితో 8ట గురుడు అర్ధదృష్టితో 5ట 9టను శని పాదదృష్టితో 3ట 10టను తామున్న స్థానములనుండి చూడగలరు. అందువలన నక్కడున్న గ్రహములపైని ఆభావములపైని దమనైజబలముల ననుసరించి వాటికి బలాబలముల గలిగించుచున్నారు. కావున దృష్టిబలము సహితము విచారించుకొనవలసియున్నది.

స్థానసాంకేతికములు.

1, 4, 7, 10 స్థానములు కేంద్రములనియు, 1, 5, 9 స్థానములు కోణములనియు, 2, 5, 8, 11 స్థానములు పణపరములనియు ఆపోక్లిబములు 3, 6, 9, 12 స్థానములనియు, ఉపచయములు 3, 6, 10, 11 లనియు సాధారణముగా లగ్నమునుండి లెక్కించి చెప్పబడుచున్నవి. ఇవిగాక షష్టాష్టమవ్యయములనియు (6, 8, 12) ధనభాగ్యరాజ్యలాభములనియు (2,9,10,11) మారకములనియు (2,7,12) ఆయుస్థానములనియు (8, 3) తలుచుగ్రహముల శుభాశుభత్వ నిర్ణయమునకై లగ్నమునుండి లెక్కించి పర్యాలోచించుట యాచారమైయున్నది షష్టాష్టతమ వ్యయములందున్న గ్రహములు ఆశుభంకరులై యుందురనియు మారకస్థానములందున్నవారు సహజముగా దేహపీడజేయువారనియు, కేంద్రకోణములందున్న గ్రహములు శుభంకరులనియు, ఇట్లే వాటి యాధిపత్యము బొందినవారుకూడ శుభాశుభ నిర్ణయము చెందివలసిన వారనియు, కేంద్రాధిపత్యము శుభగ్రహములకుకీడనియు పాపులకు శుభమనియు ననేకరీతుల గ్రహముల శుభాశుభ నిర్ణయమొనర్చుకొనుటలోననే ఫలనిరూపణముయొక్క నిష్కర్ష తేలుచున్నది

ప్రసూతి గండములు.

ఇంతశాస్త్రచర్చ చేసికొనుటకు పూర్వమే శిశువునకు ప్రసూతిగండములు, బాలారిష్టములు లేవుకదాయన్నది స్థిరపఱచుకొనవలసియున్నది. జాతకబలమెంత ఘనముగానుండుగనబడినను ఒక్కొక్కప్పుడు గండబల మెక్కుడైనచో శిశువు దక్కనేరదు. కావున గండములు గండపరిహారములు ముందు చూచుకొనుటయే శ్రేయస్కరము.

(30-1) (15-1) (5-6) (10-11) ఈ తిథుల సంధికాలము రెండు ఘటికలు తిథిగండము లనబడుచున్నవి.

[రేవతి-అశ్విని] (ఆశ్రేషా-మఖా) [జ్యేష్ఠా-మూాల] ఈ నక్షత్రములయొక్క సంధికాలము 8ఘటికలు నక్షత్రగండము లనబడుచున్నవి

(కటక-సింహా) వృశ్చిక-ధనస్సు) (మీాన-మేష) ఈ రాసుల లగ్నకాలము 30 విఘటికలు రాశిగండనులని చెప్పబడుచున్నవి.

పుష్యమి	2, 3	
ఉత్తర	1	
పూర్వాషాఢ	3	
చిత్త	1, 2	ఈ నక్షత్రములయొక్క
ఆశ్రేష	4	యా యా పాదములు మాత్రమే పాద గండములని
మఖ	1	
జ్యేష్ట	4	చెప్ప బడుచున్నవి.
మూాల	4	
రేవతి	4	
అశ్విని	2, 3	

గ్రహణసమయము, వర్జ్యముకూడా గండములే ! వీనికన్నిటికిని శాస్త్రోక్త శాంతులున్నవని పెద్దలు చెప్పుదురు.

బాలారిష్టములు.

జాతకరీత్యా గండములనగా బాలారిష్టములు సాధారణముగా నీ శ్లోకముతో పరీక్షించుచుందురు.

శ్లో. చంద్రాష్టమంచ ధరణీసుత సప్తమంచ ।
రాహుర్నవంచ శనిజన్మ గురుస్తృతీయం ।
శుక్రాస్తు షష్ట బుధసప్తమ కేతుజన్మ ।
ద్వాదశ్య సూర్యయితీ జాతక మృత్యుయోగాః॥

ఆయుర్విషయము.

పైవిధముగ గండములు వాటి పరిహారములు విచారించిన వెంటనే జాతకునకు ఆయువుపుట్టునదో లేదో యెంతవరకు ఆయుర్యోగము కలదో ముఖ్యముగా ముందు గమనింపవలసియున్నది. ఆయుర్నిర్ణయము చేయుటకు అనేక మతములున్నవి అందుగొన్ని మాత్రమే యీక్రింద నుదహరింపబడును. వాటినిబట్టియు ని.కను నుదహరింపబడనున్న యాయుర్యోగముల బట్టియు ఆయువు నిర్ణయించుకొన్న తరువాతనే మిగత రాజ్యభాగ్యభావ్యాదికములు సంతానము వగైరాలు విచారించుట శ్రేయస్కరము. పూర్ణాయుర్యోగము,

1 లగ్న అష్టమ రాజ్యాధిపతులు మువ్వురు బలవంతులైనయెడల దీర్ఘాయువున్ను ఇద్దరేనైన మధ్యమాయువున్ను ఒక్కడేయగుచో నర్ధాయువున్ను మువ్వురు బలహీనులైనచో నాయువున్నుబట్టదు,

2 అష్టమాధిపతి స్వక్షేత్రమందున్నచో గాని శనిస్వ ఉచ్ఛ మిత్ర క్షేత్రములందున్నగాని పూర్ణాయువు.

3 లగ్నాధిపతి కేంద్రకోణములందుండి గురుశుక్రులతో గలిసినను జూచిబడినను పూర్ణాయువు.

4 నాలుగు కేంద్రములందు శుభులుండి లగ్నాధిపతి శుభగ్రహముతో కూడినను జూడబడినను పూర్ణాయువు.

5 6, 7, 8, స్థానములందు శుభగ్రహములున్నను 3, 6, 11,లందు పాపులున్నను పూర్ణాయువు.

6 మూడు గ్రహములుచ్ఛయందుండి అష్టమాధిపతి లగ్నమందుండి అష్టమమున పాపగ్రహము లేనియడల పూర్ణాయువు.

7 అష్టమందు రాహువుండి కేంద్రమందు గురువున్నచో పూర్ణాయువు.

8 శనిలగ్నాధిపతియైనగాని యష్టమాధిపతియైనగాని శుభగ్రహము తోఁ గలిసినచోఁ బూర్ణాయువు.

9 సంపచ్ఛరీర పుత్రకాంక్షుడగు గురునితో లగ్నాధిపతి కలిసినను జూడబడినను పూర్ణాయువు.

10 లగ్నాధిపతి 1, 4, 7, 10ల యందుండి గురునిచే గాని శుక్రునిచే గాని చూడబడినచోఁ బూర్ణాయువు

11 లగ్నము చరమై చంద్రుడు చరరాశియందున్నయెడల పూర్ణాయువు లగ్నము స్థిరమై చంద్రుడు స్థిరరాశియందున్న మధ్యాయువు లగ్నము ద్విస్వభావమై చంద్రుడు ద్విస్వభావమైనచోఁ అల్పాయువు అష్టమాధిపతిని కూడ చంద్రలగ్నాల బలాబలములనుబట్టి యాయువూహింపవలెను

12 లగ్నమందు శుభగ్రహ బలయుతుఁడున్నచోఁ సమస్త దోషములు నివారణమై దీర్ఘాయువు పట్టును. రాహువు మేష వృషభ కర్కటక సింహవృశ్చిక మకరములలో నున్నయెడల అరిష్టభంగమై పూర్ణాయువు పట్టును.

13 చంద్రుడున్న రాశికి 3, 6, 11, స్థానములలో రాహువుండి శుభగ్రహములచే చూడబడినయెడల పరిపూర్ణాయువు కల్గిసమస్తైశ్వర్యములు పొందును లగ్నమునకు రాహువు అష్టమున్నను అష్టే యోగశించును.

14 లగ్నమందు సూర్యుడును అష్టమమున కుజుడునున్న యెడల పూర్ణాయువు బట్టును.

15 చంద్రునకు కేంద్రమందు గురుడున్నయెడలగజకేసరి యోగమందురు. ఇందుబుట్టినవారు నూరుసంవత్సరములు జీవింతురు

పూర్ణ మధ్యమాల్పాయునిర్ణయము.

జైమినీసూత్రములు.

1 ఆయుః పితృదినేశాభ్యాం

2 ప్రథమయోరుత్తరం యోర్వాదీర్ఘం

3 ప్రథమద్వితీయయో రంత్యయోర్వామధ్యం

4 మధ్యయో రాద్యంతయోర్వాహీనం

5 ఏవం పంచ చంద్రాభ్యాం

6 పితృకాల తశ్చ

7 సవాదాత్ప్ర మాణ్యాం

8 విసంవాదే పితృకాలతశ్చ॥

తాత్పర్యము

పితృశబ్దము లగ్నపరము దినశబ్దము అష్టమపరము ఈ రెండంటియొక్క ఆధిపతులవల్ల ఆయుర్నిర్ణయంబు చేయవలయును.

చరరాశులు నాల్గిటికి ప్రథమ సంజ్ఞ స్థిరరాసులు నాల్గిటి మధ్యమసంజ్ఞ ద్విస్వభావములు నాల్గింటికి అంత సంజ్ఞ

లగ్నాష్టమాధిపతులు ఇర్వురు ప్రథమరాశులం దుండినను ఒకరు చరమునను ఒకరు స్థిరమునను్న దీర్ఘాయుర్యోగము.

చరస్థిరములం దున్న చో మధ్యమాయు ఇర్వురు ద్విస్వభావములం దున్నను మధ్యమమె ఇర్వురు స్థిరరాశులందున్నను ఒకరు స్థిరమందు నొకరు ద్విస్వభావమందున్నను. అల్పాయుర్యోగము.

ఈవిధముగ జన్మలగ్న చంద్రలగ్నములను ఫలపర్యాలోచన క్రమము.

హోరాలగ్న మనగా

జన్మకాలమునకుసూర్యోదయము మొదలుహోరలుచేసిహోర 1కి 2ఘ 30విఘలుప్రమాణము వర్తమానహోరయెన్నవదియో గ్రహించి


ఆయుర్నిర్ణయము

జైమినీమతము.

శ్లో॥ లగ్నేశ్వరా క్రాంతరాశిః పాకలగ్నము దాహృతం॥
పాక లగ్నాష్టమో రాశిర్దశారంభకముచ్యతే।
పాకలగ్నాష్టమ దిగ్వ్యనాథోరుద్రావితీరితౌ।
తయోర్మధ్యే బలయుతో బలవద్రుద్రఉచ్యతే॥
[illegible] నవమారుద్ర శూలాహ్వయశుభా।
రుద్రశ్రియా దురిద్రదృష్టంస్యానంస్యానంత తస్తతః
[illegible] శుభదృగ్యో గవర్జితే
[illegible] సహితౌ రాశి దామెమృతిర్భవేత్
[illegible] మాదిశూలేమృ తిర్భవేత్
మధ్యమాయుషిమధ్యేశ్యా త్ప్రాణ్ణరు ద్రాశ్రియాద్ద్వదేత్
[illegible] గణయేత్ దశారంభః రాశితః
యుగ్మేపసవ్యం రాశీనాంద శాస్స్యూర్ జైమినీమతం
[illegible] రాశేరధిపతిర్యస్మి న్రాశౌవ్యవస్థితః
తద్రాశేరు క్త వర్షాణజ తద్దశాబ్దా భవంతిహి
మారకో[illegible] చేచ్ఛుభ దృష్టిశుభాన్వితే
తదన్యవహితే రాశౌపరస్మిన్ మరణంభవేత్
దశారంభక రాశౌ శ్చరుద్రయోర పినిశ్చయః
సవ్యచక్రేణభవతిన యుగ్మోజకేషున్ నిర్ణయః
దశారంభకమారభ్య శూలాంతర్గణే మెత్సమాః

ఆయుస్తత్కీవజాతస్య భవేదంతర్ద శాన్వితం
శాసివర్ష మాసాః రాసేవంతదీశాభవేత్
అంతర్దశాయాంయు న్మాజవిధాం౦పరి కల్పయేల
దీర్ఘమధ్యాల్ప జీవత్వం నిశ్చయేజ్జైమనీమతాత్
చతురంగబలాన్వైనాత్రి హోక్తను శేషతః

దశావర్షచక్రము



[illegible] / 8	10	5 / 12	8 / 9	[illegible]	10 / 4	5 / 11	8	7 / 2
[illegible]	మే	7	5	వృ	6	11	మి	11
12 / 7	10	4 / 13	4 / 11		11 / 11	2 / 7	8	4 / 5
4 / 7	5	6 / 7	7 / 4	[illegible]	7 / 5	2 / 7	11	4 / 5
6	కట	6	4	సిం	5	8	కన్య	8
3 / 6	7	9 / 4	6 / 9	5	6 / 9	5 / 4	11	7 / 2

దశావర్షచక్రః

దీనివివరము.

రాశిచక్రమందు లగ్నాధిపతి యేరాశియందుండిన నారాశిపాక లగ్న మనబడును. పాకలగ్నమునకు అష్టమరాశి దశారంభక రాశియం డురు. పాకలగ్నమునకు అష్టమాధిపతియు ద్వితీయాధిపతియు రుద్రు లనబడుదురు. వీరిద్దరిలో నెవ్వడు బలవంతుడో (యెక్కువమందితో

కలిసినవాడుకాని యెక్కుడు స్థానాదిబలము కలవాడుకాని) వాడుబల వద్రుం డనబడును. వీనికి పంచమస్థానమును నవమస్థానమునుగుద్రి శూల లనబడును. రుద్రునితో కూడినదానికంటె చూడబడినదియు నిట్లే యెక్కుడానికంటె నొకటితక్కువయగును. మరియు పాపునితో కలిసియు చూడబడియు శుభునితో కలియికయు జూడబడకయునున్న శూలయందు మృతికలుగునని తెలియవలెను.

అల్పాయుర్యోగజాతకునకు ప్రథమశూలలోనే మృతికల్గుటయు మధ్యాయున్ననకు మధ్యశూలయందుసపూర్ణాయున్ననకు రుద్రాశయ రాశివఱకునని యెఱుంగనగును. తరువాత మేషాధిపతియగు కుజుడెట నున్నాడో చూచి వెనుకవ్రాసిన ద్వాదశ చక్రములందు మేషచక్ర మందారాశిలో నెంతసంఖ్యగలదో యది మనరాశిచక్రములో నిమేత మందుంచవలెను. ఇట్లే 12 రాశులకు తదధిపతు లేయే రాశియందు న్నారో యాయా రాశి చక్రముల నాయా రాశులిందెంతెంత సంఖ్య యందు గమనించి 12 రాసులందు సంఖ్యలు వ్రైచికొనవలెను. తరు వాత దశారంభ కరాశి మేషాది బేసియైన సవ్యముగను సరియైన నప సవ్యముగను నిశ్చయించుకొనబడిన శూలవఱకు పూర్ణమధ్య మాల్పా యుర్యోగము లెఱింగి లెక్కించిన మొత్తము ఆయుర్దాయమగును.

ఆయుర్నిర్ణయము
బృహజ్జాతకరీతి.

గ్రహములు	పరమోచ్చ	పరమనీచ		
రవి	19	9	6	0
చంద్ర	25	12	6	0
కుజ	15	7	6	0
బుధ	12	6	0	0
గురు	15	7	6	0

శుక్ర	21	10	6	0
శని	20	10	0	0

1. పరమోచ్చ పరమనీచల మధ్యనున్న గ్రహము స్ఫుట గ్రహభుక్తి మూలమున (నవాంశల భుక్తివలనగాని) పరమోచ్చమునుండి కాని పరమనీచ నుండికాని యెంత నడిచినదో భగణార్థలిప్తలగు 10800 లకు (భ అనవాంశలగు 54 లకు) పరమనీచ వత్సర ప్రమాణమైన యిష్టలిప్తల కెంతయును త్రైరాశిక విధానమున గ్రహమిచ్చు పరమాయర్ పిండము గ్రహించవలెను.

2. లగ్నముకూడా తన భుక్తనవాంశలతో సమానమైన సంవత్సరములాయువిచ్చును.

3. పక్రించిన భౌమాదులకుతప్ప శత్రుక్షేత్రమందున్న గ్రహము తానిచ్చు పరమాయువులో మూడవభాగము హరించును.

4. అస్తంగత గ్రహములలో శుక్రశనులుతక్క నెల్లరు గణితాగత స్వపరమాయువులో సగము హరించును.

5. లగ్నమునుండి వ్యయాదిగా సప్తమ పర్యంతం

	వ్య	ఏ	త	ధ	అ	స ప్త.
క్రూరుడు	1	1/2	1/3	1/4	1/5	1/6
శుభుడు	1/2	1/4	1/6	1/8	1/10	1/12

తమగణితాగత పరమాయువులో హరింతురు. రెండుగాని యంతకెక్కుడుకాని పైస్థానములలో నొక్కచో నున్నయెడల వారిలో బలవంతుడే హరించును. మిగతవారలు హరింపరు.

6. లగ్నమందు క్రూరుడున్నప్పుడు (ఈ పక్షములో క్షీణచంద్రుడు క్రూరుడు కాడు) లగ్నభుక్త నవాంశ తరువాతినవాంశతో సమస్తాయుపిండమును గుణించి 108 చే భాగింపగావచ్చిన లబ్ధమును సమాప్తాయువులో తీసివేసి శేషమునిక్కరమైన యాయువుగా నెరుంగనగును.

అక్రూరుని శుభుడు చూచినప్పుడు అలబ్ధమునకు సగమేతీసి వేయవలెను.

అనుభవ యోగములు

1. భాగ్యాధిపతి లాభమున, లాభాధిపతి భాగ్యమున పరివర్తనముగా యుండినను, భాగ్యలాభాధిపతులకు లాభస్థాన స్థితిగలిగినను ధనలాభ యోగము.

2. ధనాధిపతి పంచమమునను, పంచమాధిపతి ధనమునను, లాభాధిపతి ధనమునను, ధనాధిపతి లాభమునను, భాగ్యాధిపతి లాభమునను, పంచమాధిపతి పంచమమునను, బలవంతులై యుండినచో విశేష ధనలాభ యోగము.

3. ధనపంచమేశులకు ధనపంచములందైనను, భాగ్యరాజ్యములయందైనను స్థితిగలిగియుండి ధనలాభాధిపతులకు రాజ్యసంబంధము గలిగెనేని ప్రబలధనయోగము.

4. ధనలాభాధిపతులకు పంచమ భాగ్యాధిపతులలో నొకని సంబంధమైనను కలుగనిపక్షమున విశేషధనలాభముండదు. దీనివలన ధనభాగ్యాధిపతుల సంబంధము ప్రబల ధనలాభమునకు కారణమని తెలియవలయును.

5. బలవంతులైన గురు బుధ చంద్రశుక్రులకు పాపగ్రహసంబంధమును ఇతరదుర్యోగములును లేనియెడల ప్రబలభాగ్యయోగము.

6. మూడు, ఆరు, పదియునొకండు భావములయందు బలవంతములైన క్రూరగ్రహములుండినను, ఒక్కొక్కస్థానమున రెండుగ్రహములు గాని మూడుగ్రహములుగాని యుండినను, బహు భాగ్యయోగము, రవి కుజ శని రాహువు కేతువులు గుళికుడు క్షీణచంద్రుడు వీరితో చేరిన బుధుడు పాపగ్రహములు.

7. దుర్బలులైన ధనలాభాధిపతులలో వ్యయాధిపతిసంబంధించె

నేని మిక్కిలి ధనము లభించదు.

8. సింహలగ్న జాతకునకు రవి కుజ బుధ గురులుబలముగల వారైన పరస్పరసంబంధము గలిగియుండి రేని మహాధన ప్రదులగుదురు. ఏరిద్దరు తగ్గినను సాధారణధనము కలుగునని తాత్పర్యము.

9. ధనవ్యయాధిపతుల పరివర్తనచేత ధనహానియును, ధన తృతీయాధిపతుల సంబంధము చేత నౌదార్యమును, వారికిశనిసంబంధము గలిగెనేని లోభగుణములు గలుగును

10. ధనవ్యయాధిపతుల సంబంధముచేత ధనాధిపతి దశలో ఋణ ప్రాప్తియగును. వ్యయాధిపతి దశలో కొంచము ధనముకలు గును. ఏభావాధిపతికైనను ఆభావకారకుని సంబంధమువలన భావము నకు ప్రాబల్యము కలుగును.

11. గురునకు లగ్నేశయోగమున సంపూర్ణాయుష్యము, గురుబు ధులకు ధనేశయోగమునధనము కుజునకు తృతీయేశయోగమునభ్రాతృ వృద్ధి, చంద్రునకు చతుర్థేశయోగమున తల్లికి ఆయుర్వృద్ధి పంచమేశ గురుయోగమున పుత్రవృద్ధి శుక్రసప్తమేశయోగమున విశేషముగల దు,పాపదృష్టి లేకయుండెనేని ఏక కళత్రము,పాపసంబంధము గలిగినను కుటుంబసప్తములయందు పాపగ్రహములుండినను,శుక్రుడు నీచుడైనను లాభగతుడైనను, దుర్బలుడైనను,సప్తమాధిపతిషష్ఠాష్టమవ్యయముల యందుండినను ఇద్దరుకళత్రములు.అష్టమాధిప శనులసంబంధమునఆయు ర్వృద్ధి కలుగును. భాగ్యాధిపతికి సూర్యసంబంధముచేత తండ్రికిదీర్ఘా యుష్యము, దశమాధిపతికి గురుసంబంధముచేతసత్కర్మయుగలుగును లగ్నాధిపతి, ధనాధిపతి, లాభాధిపతి, లగ్న,ధన, లాభము, లందుండి రేని విశేషధనలాభము ఈయోగము లగ్నమున పూర్ణ ధనప్రాప్తి.

12. వాహనభాగ్యాధిపతులు చతుర్థమునగాని ఏకాదశము మునగాని యుండినవారలైె వాహనభాగ్యముల నిత్తురు. మేషసూర్యు

డు పితృభాగ్య ప్రదుడు. తులాసూర్యుడట్టివాడు కాడుగాని ధనుర్లగ్న జాతకున కట్లగును.

13. వ్యయాధిపతి భాగ్యాధిపతి సూర్యుడు, వీరందరు, వ్యయగతులైనను, వ్యయాధిపతి వ్యయమందుండినను, తండ్రి మిగుల భాగ్యవంతుడుగనుండును. వ్యయాధిపతిగురువు వ్యయమందుండినను కళత్రభాగ్యము గలుగును. వ్యయమందు చంద్రుడున్న తల్లికిభాగ్యము గలుగును. వ్యయమందు కుజుడున్న సోదరులకు భాగ్యముగలుగును.

14. షష్టాష్టమాధిపతులు లగ్నమందున్నరోగప్రాప్తియగును గురుడు చతుర్థమందున్నను చూచినను ధనలాభము లేదు. అథవాచతుర్థాధిపతితోగూడి కేంద్ర త్రికోణములయందున్న సుఖము గలుగును. చతుర్థాధిపతియు శుక్రుడును చతుర్థమందున్న వాహనము స్వల్పము. వారు భాగ్య రాజ్యలాభములయందున్న వాహన సౌఖ్యమధికము. చతుర్థాధిపతి చంద్రునితో చేరిన అశ్వవాహన ప్రాప్తి గలుగును,

15. బలవంతుడైన అంగారకుడు ఒకటి రెండు నాలుగు ఏడు ఎనిమిది పండ్రెండవ భావములయందుండి శుక్రుడు బలహీనుడైన పురుషులకు స్త్రీహానియు, స్త్రీలకు పురుషహానియు, గలుగును. అట్టిఅంగారకదోషమున శుక్రుడు బలవంతుడైనను, గురుడుద్వితీయమందుండినను రెండవభార్య సంభవించును. ద్వితీయమందుశని సప్తమమందు రాహువుడుండిన ద్వితీయకళత్రయోగముగలుగును. ద్వితీయసప్తమాధిపతులు శుక్రుండును ద్వితీయసప్తమస్థానములనుజూచుచు అప్పుడెన్నిగ్రహములతోగూడియుండిరో అన్ని వివాహములగునని చెప్పవలెను. వానిలో పాపసంబంధము లేక కేవల శుభసంబంధమైన జీవత్కళత్రములు గలవని తెలియవలయును. పాపగ్రహంబులు కళత్ర మృతికారకులు శుక్రుడు బలహీనుడైన పాపఫలమందు పజనమానును.

16. కర్కాటలగ్నమునకు బుధశుక్రలు చతుర్థమందుండినచో బుధదశా శుక్రభుక్తిలో వాహనయోగముగలుగును. కుంభ మీన లగ్నములకు వ్యయశుక్రుడు యోగమునియ్యడు; తక్కిన లగ్నములకు యోగప్రదుడగును. పంచమమున శుక్రుడుగల జాతకునికి సంతోషము తగ్గదు.

17. చంద్రశుక్రులు తృతీయమందుండిరేని శుక్రుడు శుభము మిథునకర్కాటసింహ కన్యాకుంభములయందు రాహువు శుభుడు బుధ గురులు నివ్యయందు శుభులు. శుక్రునకు తుల, కుజునకు మేషము, సూర్యునికి సింహ మేషములు, చంద్రునకు మేష సింహ మీనములు మంచివి. కర్కాటకమున చంద్రునకు యోగము లేదు. దశమాధిపతితృతీయలాభములయందున్న శుభము నియ్యడు. దశమాధిపతియైన గురుడు మాత్రము తృతీయస్థానమందున్నప్పుడు శుభప్రదుడగును.

18. అష్టమభాగ్యేశ సంబంధమున అష్టమేశదశ మంచిది. భాగ్యేశదశ మిశ్రితమైనను అష్టమేశాంతర్దశలో కీడుచేయును. రాజ్య లాభాధిపతియోగంబున లాభదశమంచిది. రాజ్యాధిపదశ వశ్యమై లాభాధిపభుక్తిలో చెరుపు చేయును. కుంభదశ శనిదశ ధనుర్లగ్నమునకు మంచివి. ధనుర్మీనలగ్నములకు శుక్ర శనులు అన్యోన్య దశాంతర్దశల యందు మంచిఫలమునిత్తురు. తదితర లగ్నములకు నియ్యరు.

19. లగ్నషష్ఠాధిపతులతో కూడిన రవిచే జ్వరభయమును. చంద్రునిచేత జలగండమును, కుజునిచేత శస్త్రవ్రణమును, బుధునిచేత పిత్తాధిక్యమును, గురునిచేత రోగమును, శనిచేత రోగభయమును. రాహు కేతులచేత విషభయమును గలుగును.

20. ద్వితీయాధిపతి వ్యయమందుండగా వ్యయాధిపతి లగ్నస్థితుడై మారకులచేత చూడబడెనేని ధనము లభించదు. పంచమాధిపతి

షష్ఠమమందును, నవమాధిపతి అష్టమమందును ఉండి, మారకులచేత జూడబడి రేని దారిద్ర్యయోగము.

21. వృషభలగ్నమునకు రవి బుధ సంబంధము చేత శనియోగ కారకుడగును. మకరలగ్నమునకు కుంభచంద్రదశలో నష్టద్రవ్యలాభము గలుగును నవ్యాత్రిషచంద్రుడు యోగకరుడు తులాలగ్నమునకు శనియోగము చేయును. గురుడు చెడ్డవాడైన యోగమొసంగుటయును తృతీయమున బుధుడున్న జాతకుడు పిరికివాడగును. గురుడు రవి రాహువు కేతువులుండిన జాతకుడు సాహసముగలవాడగును.

22. శనితృతీయమందుండినను. తృతీయాధిపతితో గూడ తృతీయస్థానమునుగాని తదధిపతినిగాని చూచినను, జాతకుడు చెడు పురుషులకూరలయందిష్టముగల వాడగును. కుజుడుతృతీయమందుండినను, తృతీయాధిపతితోగూడినను, తృతీయస్థానమునుగాని తదధిపతినిగాని చూచినను చేసినవస్తువులయందును పిత్తవస్తువులయందును ఇష్టము గలుగును పైన జెప్పినప్రకారము శుక్రుడుండిన సతత తాంబూలాది భోగము వ్యభిచారము గలుగును శనివల్ల లోభగుణముగలుగును. ద్వితీయమందు గురుడుండెనేని వాక్పటుత్వము, కుజుడున్న వాక్కాఠిన్యము చంద్రుడున్న మాటలత్వర, బుధుడున్న యుక్తి, రాహువుండిన దైన్యము కేతువున్న వాక్పటిమ, కలుగును భాగ్యమున రవియుండిన తండ్రికిని, చతుర్థమున చంద్రుడున్న తల్లికిని, తృతీయమున పాపుడై గురుడున్న సోదరులకును, అల్పాయుష్యము తృతీయమున్నక్షేత్రమైయందుగురుడున్న సోదరులుండును సుతస్థానపంచమమున దుర్బలుడై యుండిన అల్పాయుష్యముగల బహుపుత్రులు గలుగుదురు. సప్తమమున శుక్రుడున్న కళత్రమునకును, అష్టమమున శనిగాని అష్టమేశుడు బలహీనుడుగాని యుండిన జాతకునకును. అల్పాయుష్యము.

22. చతుర్థమున శుక్రునిచేత విద్య బుధునిచే కొంచెము జ్యోతిషము, గురునిచే అశ్వవాహనము, శనిచేత ప్రాతయిల్లును వ్యాదయకా

తిన్యమును పరదేశవాసంబును గలుగును. సప్తమమున శుక్రుడున్న జాతకుడు కామాధిక్యము; వానితో శనికూడిన స్వస్త్రీరతుడును శనిబుధులు చేరిన పరస్త్రీరతుడును అగును. సప్తమమున రాహువుండిన నైపుణ్యమును, కేతువుండిన ధూర్తకళత్రంబును గలుగును. దశమమందుండు శుక్రదశలో సుఖభోగమగును. తృతీయమున శనియు, ఉపచయమున గురుండును, సప్తమమున శని రాహువులును, యోగకరులగుదురు. వృషభలగ్నమున అష్టమలాధిపతియైన గురుడు వ్యయమందుండెనేని మంచి యోగము నిచ్చును

24. తులయందుండు శని ధనుర్లగ్నమునకు యోగప్రదుడు. తక్కిన లగ్నములకు కాడు. తృతీయ దశమాధిపతులకు సంబంధము గలిగినట్టియున్న పరస్పర దశాభుక్తులలో యోగకారకులగుదురు. అప్పుడు తృతీయాధిప దశలో యోగమధికము; రాజ్యదశలో యోగము లేదు. కేంద్రత్రికోణాధిపతులు బహుళముండి జలరాసులందుండినను, వృషభలగ్నమునకు కుంభమున రాహువు మకరమున కుజ గురులు ఉండినను, గంగాస్నానము గలుగును. లగ్నాధిపతి సప్తమమందుండిన లగ్నాధిప దశలోను, భాగ్యాధిపతి సప్తమమందుండిన భాగ్యాధిపతి దశలోను, స్వార్జితధనభాగ్యములు గలుగును. లగ్నమున పూర్ణచంద్రుడుండిన ధనములు, క్షీణచంద్రుడుండిన పరప్రేష్యత్వమును గలుగును. చంద్రకుజయోగమున యావజ్జీవభాగ్యము గలుగును. చతుర్థాధిపతి కుజుడు చేరిన క్షేత్రలాభము చతుర్థేశ గురువులు చతుర్థమందుండిన పశువృద్ధియు కలుగును.

25. భాగ్యరాజ్యాధిపతులు భాగ్యరాజ్యములయందు పరివర్తనులై యుండినను, ధర్మకర్మేశులు ౧,౪,౭,౧౦,౧౧, లో నెచటనైనను చేరియుండినను, లగ్నరాజ్యాధిపతులు లగ్నరాజ్యములయందుగాని మరి యెచటనైనను గాని చేరి భాగ్యాధిపతి చేత చూడబడినను, రాజభోగము

గలుగును. కేంద్రత్రికోణములయందు ౧౬,౭,౧౦ అధిపతులందరు ఏకత్రచేరి భాగ్యాధిపతిచేత చూడబడిరేని రాజ్యభోగము గలుగును ధర్మకర్మేశ సంబంధము మేషమిదున లగ్నములకు యోగప్రదము కాదు; నాలుగు అయిదు అధిపతుల సంబధము యోగకరమగును. సింహలగ్నమునకు గురుశుక్రుల చేరిన యోగభంగము, ౧౧-౧-౨- అధిపతులు చేరిన యోగముకలదు భావము, భావాధిపతి, కారకుడు, వీనికి ఇరుగెలంకులపాపగ్రహములు చేరిన భావారిష్టము. సింహకుంభ లగ్నమునకు ధర్మకర్మేశసంబంధము ఏక్కలి యోగము చేయదు. సింహ లగ్నమునకు శుక్రుడు తులయందుమంచివాడు; వృభభమందుపాపుడు లాభతృతీయాధిపతులకు పరివర్తనము మంచిది. కుంభమందుండు శని మంచివాడు కర్కటకమునకుబృహస్పతియునుమకరమునకుబుధుండును మంచివారు. ధనుర్మకరలగ్నములకు చంద్రసూర్యులు క్రూరులుగారు. ఏలగ్నమునకైనను అష్టమాధిపతి యోగముచేయుడు. మకరలగ్నము నకుమాత్రము సింహమందుండు బుధుడు లగ్నమందుండు గురునకు శుక్రదృష్టి ఆయుర్వృద్ధికరము. చంద్రునికి మూడింటశుక్రు డుండిన రాజయోగముగలుగును.

౭౬. మకరలగ్నమునకు శుక్రుడు వృషభమందుండిన యోగకార కుడగును, తులయందుండిన యోగములేదు కర్కటకలగ్నమునకుకుజ డు మేషవృశ్చికములలోనుండిన యోగమునిచ్చును. వృషభలగ్నమునకు సింహమందుండిన చంద్రుని గురుబుధులు చూచిరేని శనిదశయందు యోగముదలదు వృశ్చికకుజుడును శుభుడే. సర్వత్రరవిభాగ్యేశు - లాం భమందుండిన తండ్రికి దీర్ఘాయుష్యము; వానికి శనవీక్షణము కలిగిన మధ్యాయుష్యము తులాలగ్నమునకు గురుశుక్రుల సంబంధముండినను పరస్పరదృష్టిగలిగినను కుజశనులక్షేత్రవీక్షణ సంబంధముండినను గురుశు క్రులదశయందు అన్యోన్యభుక్తులలోగర్జకురువులు మొదలైనభాధలు కలుగును, ఇది మేషలగ్న జాతకునికిలేదు. తులాలగ్నమునకు కన్యయం దుండిన రవిబుధులు శనిచేత జూడబడిన మధ్యాయుర్యోగము, తండ్రి

కిమాత్రము భాగ్యము గలదు భాగ్యాధిపతి లాభమందున్న సర్వత్రపిత్రు దీర్ఘాయుర్యోగముగలుగును.

27. రాహుదశలో రవి కుజ శని కేత్వంతర్దశలు కేతుదశలో రవి కుజ శనిరాహ్వంతర్దశలు కుజదశలో రవిశనిరాహు కేత్వంతర్దశలు సర్వదశలలో రవ్యంతర్దశ ఇవిపిత్రుమారకమునకు బలమైన గండ కాలములు.

28. లగ్నమునకు పంచమస్థానమున రవి బుధ రాహువులుండిన జ్యోతిషము విషవైద్యములబ్బును ద్వితీయస్థానమున రవి బుధు లుండి జ్యోతిషమొక్కటియే కల్గును. పైస్థానమందుండు రవి బుధు లకు శనిదృష్టిగలిగెనేని గణితశాస్త్ర పాండిత్యముగలుగు. ద్వితీయస్థా నమందు రవికుజులుండిన తర్కశాస్త్రమబ్బును పంచమస్థానమందు రవిశని లుండిన వేదాంతశాస్త్రమబ్బును. ద్వితీయమందుశుక్రుడుండిన కవిత్వము కలుగును. కేంద్రత్రికోణలాభముల యందు రవి బుధులున్న జ్యోతిషము తెలియనగును పంచమస్థానమందు రాహువుండిన గూఢార్థ జ్ఞానముకలుగును. వృశ్చికమున గురు శుక్రులున్న శుక్రదశలో యోగము తటస్థించును చతుర్థమందు రాహువుండిన తల్లికిచిరా యువుగకలుగును. చంద్రసుఖాధిపతులు నవమదశమ ఏకాదశస్థానము లయందుండినను చతుర్థాధిపతిమూలత్రికోణమైన చతుర్థమందుండినను తల్లికి దీర్ఘాయువుకలుగును. చంద్రచతుర్థేశులు చతుర్థమందున్న తల్లికి అల్పాయువు. చంద్రుడు క్షీణుడైనను అట్లే యోచింపవలయును మీనలగ్నజాతకునకు గురుదశలో చంద్రభుక్తివచ్చినప్పుడు అదివర కున్న సుఖము తగ్గిపోవును. బృహస్పతి కర్కాటమందున్నయడల తప్ప క కూతురుపుట్టును రవి బుధ సంబంధమున బుధదశ ప్రబలయోగము. చంద్ర కుజయోగమున చంద్రదశ బలిష్టము గురుశనుల కూటమిచేత శనికిని చంద్రగురు సంబంధమున చంద్రునకు ప్రాబల్యము. మీన లగ్నజాతకులకు ఆయాకాలములయందు తటస్థించు దశవలన యోగ


ము కనుగొనవలెను వృషభలగ్నజాతకునకు గురుబుధ యోగముచే ధనప్రాప్తియగును. వీరితో కుజుడును చేరితే అధిక ధనముకలుగును. బుధదశవచ్చేనని అప్పలెక్కువగును. గురుదశమధ్యస్థముగానుండును.

29 కన్యాలగ్న జాతకునకు చంద్రశుక్ర సంబంధముపరస్పర దృష్టియు గలిగిన ధనముకలుగును రవిచంద్ర శుక్రసంబంధన రవిదశలో ధనముకలుగును. శుక్రదశలో ధనములేదు. చంద్రదశ మిశ్రమముగాయుండును. పుత్రుడిల కి నేపుబు ఏకకాలమున రాహుదశ వచ్చిన పితృమారకము కలిగి స్వాతంత్ర్యమేర్పడును. చతుర్థ సప్తమ నవమాధిపతులును గురుశుక్రులును భాగ్యలాభముల యందుండి శని సంబంధము పొందినవారిలో బలవద్దశయందు గజలాభము కలుగును లగ్నచతుర్థ నవమాధిపతులు రాజ్యాధిపతితో చేరి లగ్నసప్తమ దశమ స్థానములయందు ఎచటనైనను బలవంతులై యుండిన వారిలో ప్రబలదశయందు సింహాసన ప్రాప్తియగును. కర్కాటక లగ్నమునకు రెండవ పండ్రెండవ స్థానములయందు శుక్రుడుండిన ధనముకలుగును ఇతరలగ్నములకు లేదు. వృశ్చికలగ్నమునకు గురుబుధ సంబంధము ధనయోగకరము వీరితో శుక్రుడు చేరిన శుక్రదశయందు మాత్రము ధనము కలుగును. ఏకాదశమందు గురుడున్న అన్నకు కష్టము అంగారకుడుండి శనిచే చూడబడెనను రాహువుండి శని కుజులతో గూడినను వారిచే చూడబడినను అన్నలుండరు. సూర్యునితో అనేక గ్రహములు చేరిన సూర్యుడే బలవంతుడు. రాహువుతో గూడిన వారిలో బలవంతుని దశ ప్రాబల్యమగును. తులా లగ్నమునందు రవి కుజ బుధ శనులు చేరిన భాగ్యముకలుగును. వారితో బలముగల చంద్రుడున్న రాజయోగము.

30. భాగ్యాధిపతిసుఖమున సుఖాధిపతిభాగ్యమున పంచమాధిపతి వాహనమునను వాహనాధిపతి పంచమమునను చతుర్థాధిపతి లాభమున లాభాధిపతి చతుర్థమున వాహనాధిపతి రాజ్యమున రాజ్యాధిపతి

వాహనమున సుఖాధిపతి లగ్నమున లగ్నాధిపతి సుఖమున ఇట్లు పరివర్తన
యోగమైయుండిన జాతకులకు సుఖవాహనపుత్ర భాగ్యరాజ్య యోగ
ములు కలుగును మరియు పంచమ లాభసుఖ భాగ్యాధిపతులు ఆయా
భావములందుండిన వాహనభాగ్యపుత్ర సుఖములు కలుగును. లగ్న పంచమ
నవమ దశమ సప్తమస్థాననాధిపతులు లగ్న పంచమ నవమ దశమస్థానము
లందెచ్చటనైన నుండిరేని స్వార్జితభాగ్యము కళత్రభాగ్యము కలుగును
బుధుడు ద్వితీయాధిపతియై షష్ఠమందుండిన జ్ఞాతి ద్రవ్యలాభము.
బుధుడు ద్వితీయాధిపతి కాకపోయినను షష్ఠమందుండినను
జ్ఞాతిధనము ప్రాప్తించును కుంభలగ్నమునకు అయిదిట బుధశుక్రసూ
ర్యులుండి లాభమున గురుడుండి బుధదశ వచ్చెనేని గొప్పధనభాగ్య
యోగము కలుగును. షష్ఠమమున శుభ చంద్రుడున్న బుద్ధికుశలతయు
ద్వితీయమున శుభ చంద్రుడున్న నేత్రచలన గుణముకలుగును. మిధు
నలగ్నమునకు రవిబుధులు తృతీయమందుండిరేని బుధుడు యోగఫల
మిచ్చును ధనాధిపతి వ్యయమందున్నప్పుడు మేషలగ్నమునకు మా
త్రము శుక్రుడు యోగము చేయును తక్కిన లగ్నములకు లేదు. మేష
లగ్నమునకు కుజశుక్రులు లగ్నమందుండిరేని ప్రబల యోగమిచ్చి
వెంటనే మారకము జేయుదురు. వృషభలగ్నమునకు గురుశుక్రులతో
కుజుడు జేరిన శుభయోగము. ద్వితీయమునలో రవిచంద్రశుక్రశనులతో
చేరిన కుజుడు యోగమిచ్చును తృతీయమందియ్యజాలడు. చతుర్థ
మందు కుజుడు గురునితో చేరిన యోగముకలదు పంచమమున కుజు
డుండెనేని కుజదశలో భాగ్యయోగము కలిగి గురుదశలో భంగము
గును. షష్ఠస్థానమందు కుజబుధులు చేరినవారిదశలలో శస్త్రవ్రణము
శూచికాదిరోగములు ప్రాప్తించును సప్తమములో శుక్రునికి కుజ
సంబంధము ధనభాగ్యములను పాడుచేయును. అష్టమమున యోగమే
లేదు. సప్తమమందుండు శుక్రకుజులకు రవిసంబంధము గలిగెనేని
స్వల్పధనము గలుగును. నవమమున గురునకు కుజశుక్రులు సప్తమ
మందు శనియుండిన కుజదసలో మంచియోగము పట్టును.

ముహూర్తభాగము.



తస్మిన్ జన్మముహూర్తేపిసూతకాంతే ధవాశిశోః। కుర్యా
ద్దైవ జాతకర్మాఖ్యంపిత్రుప్రాజనతత్పరః॥

తా॥ జననకాలముహూర్తమందు మొగశిశువునకుగాని ఆడు శిశువునకుగాని జాతకర్మము చేయవలసినది.

నామకరణము.

ఉత్తరాతిరి తయుహస్తవారుణత్వాష్ట్రి వైష్ణవ పునర్వసు ద్వ
యమ్ ।పౌషమూల మృగవాసవాజి బైర్నామకర్మశుభదం
విదుర్బుధాః॥

తా॥ ఉత్తర ఉత్తరాషాడ। ఉత్తరాభాద్ర। హస్త శతభిషం చిత్ర శ్రవణ పునర్వసు పుష్యమి రేవతి మూల మృగశిర ధనిష్ట అశ్విని యీనక్షత్రములు నామకరణముకు మంచివి

అన్నప్రాశనం.

ఆదిత్యసౌమ్య వసుతిష్యకరాంబుశక్ర మైత్రాశ్వివిష్ణుకరు
ణోత్తరభానుచిత్రాః। బాలాన్నభోజన విధౌదశమేచశుద్ధే
ఛిద్రాన్వి హాయనవమీంతి ధయుశ్శుభాస్సుః॥

తా॥ పునర్వసు మృగశిర ధనిష్ట పుష్యమి హస్త స్వాతి అశ్విని అనూరాధ శ్రవణం శతభిషం ఉత్తరఉత్తరాషాడ ఉత్తరాభాద్ర చిత్ర యీ 14 ఉత్తమనక్షత్రములు 8-12-6-4-14-5-30-9 యీతిధులు తప్ప మిగిలిన తిధులందున దశమ శుద్ధిగల లగ్నమందున అన్నప్రాశనము చేయవలసినది.

చెవులు కుట్టుటకు

శ్లో. హరిహర కరచిత్రా సౌమ్య పౌష్ణోత్తరార్ద్రాది శివసుముఖుటా లీ సింహలగ్నే వివర్జ్యే । శశిబుధగురు శావ్యానాంసితే వర్జ్య రిక్తే రహతి ధిషువిశుద్ధే నైధనే కర్ణవేధః॥

తా. శ్రవణం, ఆర్ద్ర, హస్త, చిత్ర, మృగశిర, రేవతి, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, పుష్యమి, పునర్వసు, ధనిష్ట, యీ 12 నక్షత్రములయందును, కుంభ, వృశ్చిక, సింహ రాసులుగాక మిగత రాసులయందును, సోమ, బుధ, గురు శుక్ర యీ వారములందును; శుక్లపక్షమునందును పంచ పర్వములును రిక్తతిథులును, పోనుమిగిలిన 2-3-5-7-10-13 యీ తిథులలో అష్టమశుద్ధిగల లగ్నమందును కర్ణ వేధము శుభము.

పుట్టువెంట్రుకలు తీయుటకు.

శ్లో. అశ్వి పుష్య పునర్వసూ మృగశిర స్వాత్యంత్య విష్ణుత్రయం । చాంద్రేజ్యాసురపూజ్య శుక్రసహితాని పూర్ణాజ యామ్యాశ్చ్యుతాః పూర్వాహ్నే శుభలగ్నహోర రవివసే యుగ్మేచ మాసేశిశోః । కేశచ్ఛేదన మిష్టదం మునివరైరుక్తం వలాహాదిభిః॥

తా. అశ్విని, పుష్యమి, పునర్వసు, మృగశిర, స్వాతి, రేవతి, శ్రవణం, ధనిష్ట, శతభిషము, బుధ, గురు, శుక్రవారముల యందును, 2—3—4—7—8—10—13 యీ తిథులయందును, పూర్వాహ్ణ మందును, శుభ లగ్నములందును, శుభ హోరలయందును, యుగ్మ మాసములయందును కేశ ఖండనము చేయవచ్చును.

యిక రెండు శ్లోకములచే దత్తపుత్రీస్వీకరణము చెప్పబడుచున్నది.

శ్లో. అనవ్యాప్త పుత్రశోకాది తదాతజ్జన్మ పత్నాదిభి శ్చేదల్పా యురితిస్వజన్మఖచరైర్జ్ఞాతోతదిచ్ఛాబద్ధకే। అయుష్మంతమపీహ కీర్తితనయమప్రజ్ఞాదివృద్ధ్యన్వితం జ్ఞాత్వాసర్వవిదైస్సుతంశుభ దినేపూర్వాహ్నేచసౌమ్యాయనే॥

శ్లో. నాడీకూటముఖార్వణాదిసహితం కంస్వీయగోత్రోద్భవం। స్వీకా
ర్యాదసిలాదితిజ్య విధినుత్రా ...త్యభేషాద్విదిథే॥ ద్వి ... ...
యభోత్తరాసు వఖ... త్రైగే... సుతేన్ద్రిత్రె ... ...
శుభఖ గ్రైర్యుక్తైక్షితే చోదయే.

తా. అరువది సంవత్సరములకును పుత్రసంతానములేనివాడ
య్యేనేని అప్పుడును అతని జాతకము మొదలగువానిచేత తనజన్మకాలి
కగ్రహములచేతను 60 కంటె తక్కువ ఆయుర్దాయముని తెలియబడి
నట్లాయెన, అతని యిష్ట సంవత్సరమందును. నానావిధములచేతను దీర్ఘా
యుష్మంతునుగాను కీర్తిసంతానము, పరిజ్ఞానము మొదలగు వాటి
యొక్క వృద్ధిగలవానిగాను తెలిసి, నాడీకూటము, యోనికూటము
వింశతిర్గ విచారమునెడు నిరువదివిధములగు యోగ్యతలతో గూ
డిస్త్రీయు, తనవంశములో బుట్టినట్టియు, ఆట్టి దత్తపుత్రుని శుభది
నమందును, పూర్వాహ్ణమందును ఉత్తరాయణమందును, స్వాతి ...
ర్వసు, పుష్యమి, రోహిణి, అనూరాధ, హస్త, రేవతి, యీ ...
లయందును, అశ్వి, శ్రవణ, ధనిష్ట, శతతారలయందును, ఉత్తర ...
యమందును, మహాదోషవర్జితమైయుండగా, తారాచంద్రబలములు
కలిగియుండగా, శుభగ్రహముల చేత సంబంధము కలిగియున్న లగ్న
మందును, దత్తస్వీకారము చేసుకొనవలయును.

క్షౌరముహూర్తము.

పుష్యపునర్వసు రేవతి హస్తాశ్రవణ ధనిష్టమృగాశ్విచిత్రా।
వాసవవారుణ వాయునమే ... ద్వాదశ ... క్షౌరసుశస్తమ్

తా. పుష్యమి, పునర్వసు, రేవతి, హస్త, శ్రవణ, ధనిష్ట, మృగ
శిర, అశ్విని, చిత్త, జ్యేష్ట, శతభిషం, స్వాతి, యీ 12 నక్షత్రము
లయందును క్షౌరము చేసుకొనవచ్చును.

క్షౌరమునకు హానికరమగునవి.

శ్లో. మాతుశ్చతుర్థీభగినీ చతుర్దశీభ్రాతుశ్చషష్ఠీ పితురేవపర్వసు
ఆద్యౌ నవమ్యాం ధనధాన్యనాశః కుటుంబహానిస్త్వవనేచాష్టమీ॥

తా. చవితియందుమాతృహాని, చతుర్దశియందు భగినీహాని, షష్ఠి యందు భ్రాతృహాని, పితృదినములందు పితృహాని పాడ్యమియందు ధనహాని, నవమియందు ధాన్యహాని అష్టమియందు కుటుంబహానియని తెలియవలెను కనుక యీతిథులయందు క్షౌరము చేయించకొనకూడదు.

అక్షరస్వీకరణము.

హస్తాదిత్యసమీరమిత్రపుర జిజ్యేష్ఠాశ్విచిత్రాచ్యుతే।
వ్వారార్కార్క జవాసరాది రహితేరాశౌ చరేచోభయే।
పక్షేపూర్ణశాకరే ప్రతిపదం రిక్తాం విహాయాష్టమీమ్।
ష్ట్షే చాష్టమశుద్ధి భాజిభవనేప్రోక్తా క్షరస్వీకృతిః॥

తా. హస్త, పునర్వసు, స్వాతి, అనూరాధ, జ్యేష్ఠ, రేవతి, అశ్విని, చిత్త, శ్రవణం, యీ 9 నక్షత్రములయందును, మంగళ, ఆది, శనివారములు వదలి మిగిలినవాటియందును చరాచరాసులయందును ఉభయరాసులయందును, శుక్లపక్షమునందును, పూర్ణచంద్రునియందును 9-14-8-6-15-30, యీతిథులు వదలి అష్టమశుద్ధిగల లగ్నమందును మూఢదోషము లేనప్పుడును అక్షరస్వీకారము చేయవచ్చును, యింకా

శ్లో. ఉదగర్కేపంచమే వర్షేపంచమె మాసిపంచమే
దివసేపిచభాలానామక్షరగ్రహణంస్మృతమ్॥

తా. సూర్యుడు ఉత్తరాయణమును పొందియుండగాను, అయిదవ సంవత్సరమునందును అయిదవమాసమునందును అయిదవ దినమందు అక్షరగ్రహణ ధారణపటువులయిన బాలురకు అక్షరస్వీకరణము మునులచే చెప్పబడినది.

అన్నప్రాశనకు.

షష్ఠేష్టమే వాదశే మేచమాసి సంవత్సరేవాది వనేవ్రవృద్ధే
పక్షేసితే వ్యోమ్నివి శుద్ధభాజి బాలాన్నభుక్తిర్విహితా మునీంద్రైః

తా. ఆరవమాసమందైనను, ఎనిమిదవ మాసమందైనను, పదియవ మాసమందైనను, వర్షాంతమునందైనను, పగటియందును శుక్లపక్షమందును, శుక్రుడు ఆకాశమునందు మిక్కిలి పరిశుద్ధుడై ప్రకాశించుచుండగాను బాలురకు నన్నప్రాశనము మునులచే చెప్పబడినది.

దేవతా పురత స్తస్యదాతురు త్సంగగస్యచ
అలంకృతస్యభూషాభిరన్న పాత్రేచ వాంఛితే
మధ్వాజ్యకనకో పేతేప్రాశయేత్పాయ సంశుభం॥

తా. దేవతాసన్నిధియందు, అన్నప్రాశనము చేయించువాని తొడయందు గూర్చున్నట్టియు ఆభరణములచేత అలంకరింపబడిన ఆశిశువునకు, తేనె నెయ్యి, బంగారులతో కూడిన ప్రియమైన సువర్ణరజిత వికారంబైన భోజనపాత్రంబునందు ఉంచినను శుభకరమైన క్షీరాన్నమును భక్షింపచేయవలెను.

వారాశ్శుక్రబుధశ్చ గురుచంద్రసితేందు జానాం మేషాళి మీన
రహితాని హితానిభాని, భుక్త్యాశిశోశ్శుభకరాః పరిహృత్య
షామ్యంధామం సితంనవమన్తైధవ నక్షత్రమేషు॥

తా. శిశువుయొక్క అన్నప్రాశనవిధియందు గురు, సోమ, శుక్ర బుధులయొక్క వారములు శుభములు, మేషవృశ్చిక మీనరాసులచేత వర్జితములైన రాసులును ఇష్టఫలముల నిచ్చునవి, నవమాష్టమ నక్షత్ర స్థానములయందు, బుధుని, అంగారకుని, శుక్రుని, క్రమముగావిడిచి పెట్టి, యితరస్థానములయందున్న సూర్యాది నవగ్రహములును శుభములను చేయువారగుదురు.

ఉపనయన ప్రకరణము.

ఉక్తర్తౌ గర్భాష్ట మాద్యుక్తవర్షే విప్రాదీనాముచ్యతే మౌంజిబంధః। అర్థాయ స్త్రీధర్మ పుత్రాః జ్యేష్ఠే చేద్వాగీశే స్వాచ్ఛి శోరోర్మౌంజిబంధః॥

తా. గర్భాష్టమేషు బ్రాహ్మణము పనయీతేత్యాది శ్రుతుల యందు చెప్పబడిన సంవత్సరములయందు, చెప్పబడిన వసంతాదిఋతువులయందును, బ్రాహ్మ క్షత్రియ వైశ్యులకు ఉపనయనము చెప్పబడుచున్నది. బృహస్పతి శిశుజన్మనక్షత్ర రాశికి ద్వితియ, లాభ, సప్తమ, నవమ, పంచమస్థానములందుండెనేని బాలునకు ఉపనయము అగునని తెలియవలెను.

శ్లో॥ చంద్రాదితోత్తరాశ్వి శ్రవణవసు మరుత్త్వాష్ట్ర పౌష్ణార్కమిత్ర, ప్రాజేశార్ద్యేషు సౌమ్యామరగురు శశిభృభృగ్వారరాశ్వాశికేషు। త్యక్త్వానధ్యాయరిక్తాః పితృతిథిషు యమారార్క యుక్తా స్వరాశౌ, గోజోపాన్త్యాజ్జ నాకర్కితుల మిథునభేష్వ మే ధామ్నిశుద్ధే॥

తా. మృగశిర, పునర్వసు, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర అశ్వనీ, శ్రవణం, ధనిష్ఠ, స్వాతి, చిత్త, రేవతి, హస్త, అనూరాధ, రోహిణి, పుష్యమి, యీ 15 నక్షత్రములయందును బుధ, గురు, శుక్ర సోమవారములయందును మేషము, వృషభము, మీనము, కన్యా, కర్కాటకము, తుల, మిథునము అష్టమిశుద్ధిగల యీ రాసులయందును ఉపనయనము చేయవచ్చును, అనాధ్యాయదినములయందును, రిక్తతిథులయందును పితృదినములయందును, శని, రవి, కుజులు గూడియుండినరాసులయందును చేయకూడదు.

శ్లో. కేంద్రత్రికోణోప చయుశ్శుభైస్త్ర్యయారిగైః పరైః। లగ్నమష్టాస్త్యజాన్త్యేన చంద్రేణ వ్రతమీరితమ్॥

తా॥ శుభగ్రహములైన గురు, శుక్ర, బుధ, పూర్ణచంద్రులు కేంద్ర త్రికోణములయందును, పాపులైన, కుజ రవి, శనులు, మూడవ యింట, ఆరవయింట పదునొండవయింట ఉండవలెను, చంద్రుడు లగ్నమందును ఆరవయింటను పంద్రెండవయింటను వుండకూడదు.

లగ్నాత్కేంద్రగతేరవౌస్పృజిత ఇత్యాచార్య శిష్యాఘ్రవతే
భేమేకూజితనామకస్తు జననీంహంత్యేవ మన్దేకులం
దోషోయుందురిరాభిధస్తు మసిచేదుగ్రాభిధో బాలకం
రంధ్రాఖ్యః పితరంధ్వజేడ శసగక్షోణ్యబ్ధి కేంద్రాభిధా॥

తా. లగ్నాది కేంద్రములయందు సూర్యుడుండిన స్పృజితదోషము, ఇది ఆచార్యశిష్యులను చంపును, అందుకుజుడుండిన కూజితదోషము ఇది తల్లినిజంపును అందుశనియుండిన రుధిరదోషము ఇది తనకులమునంతయు జంపును, అందు రాహువుండిన ఉగ్రదోషము, ఇదిబాలువునుజంపును, అందు కేతువుండిన రంధ్రదోషము ఇది తండ్రినిజంపును, మొదటిరాశి, నాల్గవరాశి ఏడవరాశిః ఇవి కేంద్రములు కోణములనగా అయిదవ, తొమ్మిదవరాశియని తెలియవలెను.

మౌంజీబంధశ్శంస్యతే బ్రాహ్మణానాంగర్భాధానాజ్జన్మతో
వాష్టమబ్దే। భూమీశానామేవ మేకాదశేబ్దేవైశ్యానాన్తుద్వాద
శేతద్వదేవ॥

తా. బ్రాహ్మణులకు గర్భాదానము మొదలుకొని యైనను, పుట్టినది మొదలుకొనియైనను యెనిమిదవదైన వత్సరమునందు ఉపనయనము ప్రశంసింపబడుచున్నది. యీచెప్పిన గర్భాధానజన్మదిగా పదునొకండవదియగు వత్సరంబున క్షత్రియులకును, అత్తెరంగుననే పండ్రెండవ వత్సరంబున వైశ్యులకును ఉపనయనము ప్రశస్తమనినిర్ణయింపబడిరి మునులు.

ఋతుర్వసంతశ్శుభదోగ్రజానాంగ్రీష్మోనృపాణాంచశరద్విశాంచ
వ్రతస్యబంధే మదివాణీలాం హూశూద్రాదయఃపంచభవన్తిమాసా

తా. బ్రాహ్మణులకు వసంతఋతువును క్షత్రియులకు గ్రీష్మఋతువును, వైశ్యులకు శరదృతువును, వుపనయనవ్రతము నందు శుభప్రదమైనది. పక్షాంతరమూచే సమస్తబ్రాహ్మణాదివర్ణంబులకును మాఘాది మొదలు ౫ మాసములును శుభంబులగుచున్నవి అని తెలియవలెను.

వేదాదిసప్త విద్యలు ప్రారంభించుటకు.

శ్లో. హస్తాశ్వము శ్రవణ తిష్య సమీర మిత్రచిత్రాదితిత్రిపురతేజ్యజలాను రేషుశస్తో రాత్రమల నచ్చు పౌష్ణభేషుప్రోక్తం నవశ్రుతి సమాగనునం ద్విజానామే.

తా. హస్త, అశ్వినీ, శ్రవణ పుష్య, స్వాతి, అనూరాధ, చిత్ర పునర్వసు, ఆర్ద్ర, పూర్వాషాఢ, మూల, నక్షత్రములయందును, ప్రశస్తంబులైన ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభద్ర, రోహిణి రేవతుల యందును, బ్రాహ్మణులకు వేదారంభము మొదలగు విద్యలకు చెప్పబడినది.

శ్లో. రిక్తాష్టమీ పంచ దశీంషిద్ధాస్త్రయో దశీసప్త మకాచమధ్యే । విద్యాగమే పీప్సితమంత్రిణాంస్యు ర్వ్యాపోదయం మధ్యమమిను భానోః॥

తా. కోరబడిన వేదమంత్రములుగల బ్రాహ్మణులకు వేదశాస్త్రాది విద్యారంభమందును, చవితి, నవమీ, చతుర్దశి, అష్టములును, పూర్ణిమయును, అమావాస్యయును నిషేధింపబడినవి అనగాధమంబులనుట త్రయోదశియును, సప్తమియును, మధ్యమంబులు అనుచున్నవి, చాంద్ర సూర్యులయొక్క నారకములను, లగ్నమును మధ్యమంబులు —

శ్లో. వేదారం భేస్యాస్వబావా వశిష్టాంధ్యక్ష్యః ప్రోక్తాయే చరారాశ యశ్చ । శుద్ధేరాశౌనైధనే చాంద్రవారేతు ర్యాద్యాజ్ఞి స్సర్వ రవిద్యాసమాప్తిమే.

తా. వేదాదు లారంభించుట యందు ద్విస్వభావరాసులకంటె నితరంబులై సస్థిర రాశాసులను, చరాసు లేవ్రాయనియునునిష్ఫలంబులని చెప్పబడినవి. మరియు ఎనిమిదవ రాశిగ్రహవర్జితమగుచుండగా ఇందు వారమునందు శుక్రియానకును సకలవిద్యల యొక్కపరి సమాప్తిని చేయును చేయించవలెను.

అథ వివాహాభిముఖ శుభదినమున పెండ్లికూతురును పెండ్లికొడుకును చేయుటకు,

ఉద్వాహాభిముఖక్రియామదితిశ్శేతిష్యే తథాదస్రభేమైత్రేర్క త్వాయుస్త్వష్టవత్రయయుడే పుణ్యాంగనాభిస్తదాభృగ్వారోర్ఝి తవానరేనుతనవస్త్రానేచ శుద్ధేశుభేలగ్నేటముఖాదికంత్వపిచరే త్తద్గీతవాద్యాదిభిః.

తా. పునర్వసు. పుష్యమి, అశ్విని, అనూరాధ, హస్త, చిత్త స్వాతి శ్రవణ, ధనిష్ట శతతారలతో గూడినట్టియు, శుక్ర, మంగళ వారములుగాకుండ తక్కిన వారములయందును, పంచమ నవమస్థానములు లగ్నముకు గ్రహవర్జితములై యుండ శుభలగ్నమందు నృత్తగీత వాద్యాదులతో గ్రహముఖమును చేయుచు పుణ్యస్త్రీలతో గూడుకొని వివాహముకు పెండ్లికూతురును పెండ్లికొడుకునిన్ని తారా బల చంద్ర బలయుక్తముగా చేయవలయునని తాత్పర్యము.

వివాహశుభమంగళ పత్రరేఖకు.

శ్లో. పూర్ణేందోరఖ లెందు జన్యచగు రోశ్శుక్రస్య వారేతథా।
భద్రాపూర్ణతిదా జయాహ్వయతిథా వృత్తేచరేక్షేప్రభే॥ లగ్నే విఘ్నరు శుక్ర వీక్షితయుతే శుద్ధే సుతే తల్లిఖే దాహ్వానార్థమిదం సృదూక్తిఘనసహితం మాంగళ్య పత్రం శుభం.

తా. వివాహోపనయనాది శుభకార్యములకు బంధుమిత్రాదులను రమ్మని పిలుచుటకు శుభ రేఖను వ్రాయుటకు మంచి కాలము

మునులచే చెప్పబడియెను ఎట్లనగా పూర్ణచంద్రునియొక్కయు, పాప సంబంధము లేని బుధునియొక్కయు, గురుశుక్రులయొక్క వారములందును, భద్రా పూర్ణ జయతిథులయందును. చరక్షిప్రనక్షత్రములందును, గురుశుక్రులచే గూడి లేక చూడబడునట్టి లగ్నమందును పంచమ స్థానమందే గ్రహమును లేకుండ మంచి మృదువాక్యములతో బందు మిత్రాదులను రమ్మని శుభ లేఖను వ్రాయవలయును.

ఆథవివాహమునకు.

మాఘఫాల్గుణవైశాఖజ్యేష్ఠమాసా శ్శుభప్రదాః మధ్యమం
కార్తికే మార్గశీర్షేవై నిందితాఃపరే.

తా. మాఘము, ఫాల్గుణము, వైశాఖము, జ్యేష్ఠము యీ॥మాసములు శుభములు కార్తీకమార్గశిరములు మధ్యమములు మిగిలిన మాసములు అధమములు.

నక్షత్రములు.

మూలమైత్రమృగరోహిణీకరైః పౌష్ణమారుతమఖోత్తరాస్వి
తైః। వీర్యపద్భిరుడుభిర్మృగీదశాంపాణిపీడనవిధిర్విధీయతే.

తా. మూల, అనూరాధ, మృగశిర, రోహిణి, హస్త, రేవతి, స్వాతి, మఖ, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర యీ॥ వివాహమునకు శ్రేష్ఠమైనవి.

లగ్నబలము.

శుభేక్షితయుతాశ్శస్తా ఉద్వాహేఖిల రాశయః
శుభషడ్వర్గకేలగ్నే మహాదోషవివర్జితే.

తా. శుభగ్రహములచే చూడబడినదియు కూడినదియు శుభషడ్వర్గయుతమును మహాదోష రహితమగు లగ్నమున వివాహము శుభకరము.

శుక్రః పంచసహస్రాణి బుధః పంచశతానిచ
లక్షమేకంతు దోషాణాం గురుః కేంద్రేవ్యపోహతి

తా. శుక్రుడు లగ్నాది కేంద్రములయందుండిన నయిదువేల, దోషములు పోగొట్టును. బుధుడు లగ్నాది కేంద్రములయందుండిన నయిదునూరుల దోషములు పోగొట్టును. గురుఁడు లగ్నాది కేంద్రములయం దుండిన లక్షదోషములు పోగొట్టును.

శుక్రే గురౌవా సౌమ్యేవాయథా కేంద్రత్రికోణగే
నశ్యంతి సకలాదోషాః పాపాని హరిస్మృతేః.

తా. శుక్రగురు బుధులు కేంద్రత్రికోణములయందుండిన సకల దోషములు హరిస్మరణమువల్ల పాపములేతీరున బోవునో అరీతినినశిం చునని భావము.

నిషిద్ధములు.

మాసాంత్యే పంచదివసాం త్యజేద్రిక్తాంచ మష్టమీం
షష్ఠించపరి ఘార్ధంచ వ్యతీపాతం సవైధృతిం

తా. మాసములో నడపటివైదైన దినములను, ఆషా వాస్త. షష్ఠి, పరిఘయోగపూర్వభాగము వ్యతీపాత, వైధృతి, వీనియందు వివాహము చేయకూడదు.

జామిత్రాంద్యేకవింశద్భిర్మహా దోషైర్వివర్జితం

తా. సప్తమిశుద్ధిలేమియును ఏకవింశతిమహాదోషములు నుండ గూడదు.

నూతనవధూగృహప్రవేశముహూర్తము.

షష్ఠేష్టమే వాదశమేదినేవా వివాహతః -రథ్యేవధూప్రవేశః।
పంచాంగశుద్ధంచదినం వినాపితిథౌనసద్భోచు కేపికార్యః.

తా. తిథివారనక్షత్రయోగకరణముల చేతశుద్ధమైన దినముకాక పోయినప్పటికిని శుభగ్రహసంపత్తితోగూడినదినముకాకపోయినప్పంటి

నికిని, వివాహమైనాది మొదలుకొని 6 ౨ 16 యీ దినములయందు కూడ నూతనవధూగృహ ప్రవేశము మంచిది.

వివాహమారంభ్య వధూప్రవేశో యుగ్మేదినే షోడశవాసరాంతే। తదూర్ధ్వమస్తేయుజిపంచ మేవాశ స్తస్తతూర్ధ్వంవిష మేసమేవా.

తా. వివాహమైన దినము మొదలుకొని 16 దినములలోపలసరి దినములం నూతన వధూప్రవేశము చేయవలసినది 16 దినములతిక్రమించిన పిమ్మట సమ సంవత్సరమునందైనను జేసినప్పటికి నైదవ సంవత్సరమందైనను చేయతగినది అయిదు సంవత్సరములయిన పిమ్మటబేసి సంవత్సరమందైనను సరి సంవత్సరము నందైనను వివాహమైనకన్యక క్రొత్తగా నత్తవారింటికి వచ్చుటకు ప్రశస్తము.

వధూప్రవేశం వధచవర్షె తృతీయస్యవర్షే పిశుభం వదంతి।
వర్షేద్వితీయే ప్యథవా చతుర్థే వధూప్రవేశ స్త్వధభర్తృనాశః॥

తా. వివాహమైన మొదటి సంవత్సరమందును, లేక మూడవ సంవత్సరమందును నూతన వధూప్రవేశము మంగళమునుగా కొందరు మునులు చెప్పుచున్నారు. పిమ్మట రెండవ లేక నాల్గవ సంవత్సరమందైనను నూతనవధూగృహప్రవేశము పతివియోగకరంబని తెలియవలెను.

వధూప్రవేశోనది వాప్రశస్తో నృప ప్రవేశోనని శిప్రశస్తః।
దివాచ రాత్రౌచ గృహప్రవేశః కరోతి కర్తుశ్శుభ కార్యసిద్ధమే॥

తా. నూతన వధూశ్వశుర గృహప్రవేశము పగటియందు ప్రశస్థంబుకాదు, రాజగృహ ప్రవేశము రాత్రియందుప్రశస్థంబు కాదు గృహకర్తయొక్క నూతనగృహ ప్రవేశము పగటియందును రాత్రికాలమందును గృహయజమానునికి మంగళకరములయిన కార్యముల యొక్క సిద్ధినిచేయుచున్నవి.

నూతన వధూప్రవేశ నక్షత్ర వారాదులు.

శ్లో. నీహారాంశు వసూత్తరాదితి గురువస్త్రాను రాధాశ్వినీ ।
శక్రాహస్కర వాయుదారుణ హరిత్వాష్ట్రేషు శస్తేతిథౌ.
కుంభాజాళిగ తేతదా ఖరకరే ప్రాప్తోదయే భార్గవే ।
జీవేర్కే స్వజితాధిపే నవవధూపద్మ ప్రవేశ శ్శుభః॥

తా. మృగశిర ధనిష్ట ఉత్తర ఉత్తరాషాఢ ఉత్తరాభాద్రపున ర్వసు పుష్యమి రోహిణి అనూరాధ అశ్వినీ జ్యేష్ట హస్త స్వాతి శత భిష శ్రవణ చిత్తా నక్షత్రములయందును ప్రశస్త తిథులయందును, సూర్యుడు కుంభ మేష వృశ్చిక రాసులకును పొందియుండగా అప్పుడు శుక్రుడును బృహస్పతియును పొందబడిన యుదయముగల వారలగు చుండగా రవి శేంద్రగతుడు కాకుండగ నూతన వధూగృహ ప్రవేశము ప్రశస్తము శుభకరము.

పౌషేధి మాసేవ హరౌ ప్రసుప్తే ద్వితీయ్య వర్షే గురు శుక్రమౌఢ్యే
న ప్రౌఢికాయా నకరోతి మందిర ప్రవేశమేవం మున దయోవదంతి॥

తా. పుష్యమాసమందును అధికమాసమందును విష్ణు దేవుడు నిద్రపోవుచుండగా వివాహంబైన రెండవ సంవత్సరమునందును గురు శుక్రమౌఢ్యమునందును నూతన వధూగృహ ప్రవేశము చేయకూడదు యీ ప్రకారము మునులచే చెప్పబడెను.

అధికమాసమును గురించి.

గర్భేవార్ధుషికే భృత్యే శ్రార్ధకర్మణి మాసికే ।
సపిండీకరణేనిత్యే నాధీ మాసం వివర్జయేత్॥

తా. స్త్రీగర్భవిషయమైన కార్యమునందు ఒకని కప్పుయిచ్చి తిరుగ వడ్డీతో డబ్బుచ్చుకొను విషయమునందును వేతన విషయము నందును ఆబ్దికమునందును మాసికమునందును సాపిండీకరమునందును నిత్య శ్రాద్ధమునందును అధికమాసమును విడిచి పెట్టకూడదు. అనగా

సీకాంశ్రాద్ధాదిః కార్యములను మలమానమునందు విడిచిపెట్టక ఆవశ్యక
ముగా జేయవలయును.

చెరువులు మొదలగునవి తీయించుటకు.

వాపీకూప తటాకాది ప్రతిష్ఠాయజ్ఞ కర్మణీ ।
గృహప్రవేశ హోమాది నానాక్రతు మహోత్సవాన్ ।
తీర్థయాత్రోత్సవాదీని మహాదాన వ్రతానిచ ।
మానైప్రాధాన్యకం కర్మముక్త్వా తత్కామ్య కర్మచ.

తా మలమాసమునందు గురుడైనను శుక్రుడయినను అస్తంగ
తులగుచుండగా మానప్రయుక్తంబైనకర్మను కామముచే చేయుకర్మం
బును విడిచిపెట్టి బావులు నూతులు చెర్వులు మొదలైన ఖాతకర్మ
లయొక్క ప్రతిష్టను యాగకర్మంబును నూతన గృహప్రవేశహోమ
మును నానావిధయాగంబులను మహోత్సవంబులను పుణ్యతీర్థ యా
త్రలు సేవించుటయు దేవతోత్సవము మొదలైనవానిని భూదానాది
మహాదానంబులును వ్రతంబులును చేయకూడదు. అనగా అధికమా
సమునందు పైని చెప్పినవేవియు చేయగూడదని మునులచే చెప్పబడినది

నూతన రజోదర్శన విషయము.

అనుప చయస్తే చంద్రే ధరణీసుత వీక్షణాద్వాపి
ప్రథమరజోదర్శన తశ్శుభాశుభం భవతివనితానాం.

తా. చంద్రుడు రజోలగ్నమునకు వుపచయస్థానంబులయందు
అనగా 6-10-11 స్థానములయందుండక పోవుచుండగాను రజోము
హూర్తంబునకు అంగారకవీక్షణము కలుగుటవల్లను స్త్రీలకు ప్రథమ
రజోదర్శనమువల్ల శుభమును అశుభమును అగుచున్నది.

దిక్ఫలము.

శైలచంద్రాష్టజలధీరసాక్షీన వదిక్క్రమాత్
ప్రాగాదిస్యాత్ఫలం జ్ఞానంఖ్యా బాలికా ప్రథమార్తివే

తా. కన్యకలకు ప్రథమ రజోదర్శనమునందు తూర్పుదిక్కు మొదలుకొని క్రమముగా సంఖ్య 7-1-8-4-6-2-9-10 ప్రాజాసంఖ్య అగును.

ఆర్తవ వస్త్ర నిర్ణయము.

మేషసింహాోక్షుచా పానాముదయే ధవళాంబరా
అళికర్కట నకారిణాముదయే మలినాంబరా
ఘటయుగ్మాంగనాతౌళి లగ్నేరక్తయుతాంబరా
పృచ్ఛకాలే భవత్యేవం బాలికా ప్రథమార్తవే.

తా. ప్రథమ రజోదర్శనమునందలి ప్రశ్న చేసిన కాలమునందు కన్యక మేష శింహవృషభ ధనుర్లగ్నములయందున్న తెల్లనివస్త్రము కలిగినదియును వృచ్చిక కర్కటక మకర రాసులయందును మాసినబట్టకట్టుకొనునది కుంభ మిధున తులాకన్యా లగ్నములయందు ఎర్రనివస్త్రము ధరించినదనియు యీ ప్రకారం చెప్పవలెనని మునులు చెప్పిరి.

వస్త్రఫలము

సుభగా శ్వేతవస్త్రా స్యాద్దృఢ వస్త్రా పతివ్రతా । క్షేమవస్త్రాక్షితీశా స్యాన్నవ వస్త్రా శుభాన్వితా । దుర్భగాజీర్ణవస్త్రా స్యాద్రోగిణి రక్తధారిణీ । నీలా.బన్ధరానారీవిధవా పుష్పిణీభజాతే । మలినాంబర సంవీతాదరిద్రా స్యాజస్వలా । దృఢవస్త్రఫలంసమ్యగ్గదితం మునిపుంగవైః॥

తా. తెల్లని బట్టగట్టుకొని రజస్వలయైన చిన్నది, సౌభాగ్యవతియును, గట్టిబట్టగట్టుకొనినది పాతివ్రత్యము గలదియును అగును దుకూలవస్త్రధారిణియై పుష్పించిన పడతుక పట్టపు రాణియును నూతన వస్త్రమును ధరించినది శుభసంపన్నురాలును అగును. సిధిలమైనవస్త్రము కట్టుకునునది దౌర్భాగ్యవంతురాలును; ఎర్రనివస్త్రము కట్టుకుని నది వ్యాధిగ్రస్తురాలును అగును నల్లనివస్త్రమునుధరించినదియై పుష్పించి

నస్త్రీ వైధవ్యమును బొందును. మాసినవస్త్రము కట్టుకున్నదై రజోవంతు రాలైనకన్యక దారిద్ర్యమునుబొందునదియును అగునని ఋషిశ్రేష్ఠుల చేత గట్టుబట్టయొక్క ఫలము తెల్లగా చెప్పబడినది.

రజోబిందుఫలము

ఇంద్రాగ్నోర్గ్నాయమపవార్ధి రక్షోన్నపేవాయుదిశిద్విసం
ఖ్యాం।కుబేరయీశేశనిబుందు రేకౌవస్త్రేషుచక్రానవపుష్పవత్యాః

తా. తూర్పుదిక్కునను ఆగ్నేయమూలయందును మూడుబిం దువులును దక్షిణపుదిక్కునందును నైఋతిమూలయందును నాల్గుబిం దువులును పశ్చిమదిక్కునందును వాయువ్యమూలయందును రెండు బిందువులును, ఉత్తరపు యీశాన్య దిక్కులందు ఒకబిందువును,నూతనముగా రజోవతియైన స్త్రీయొక్క కట్టుపుట్టమునందు కూడుకొనినవి అనగా దైవజ్ఞుడు పచ్చినిరియొక్కదిక్కునుబట్టు ప్రాగాదిక్రమముగా 3——4——2——1 రజోబిందువులు పడెనని చెప్పవలెను.

ప్రాప్నోతిబిందునైకేన సౌభాగ్యంచ ద్విబిందవా ।
భోగస్త్రీబిందునంగో దారిద్ర్యం బహుబిందునా ॥

తా. రజోవతియైన స్త్రీకి ఒక బిందువుచేత అంబుశ్వైర్యమును పొందుచున్నది. రెండుబిందువులచేత భోగమును పొందుచున్నది. మూడు బిందువులచేత వ్యాధిగ్రస్తురాలవును నాలుగు మొదలైన అనేక బిందువులచేత దరిద్రమును పొందుచున్నది,

కాలఫలము.

పుష్పవత్యాశ్శుభం ప్రాతః పూర్వాహ్ణే తీర్థగాపునీ ।
మధ్యాహ్నే సుతసౌభాగ్యా చాపరాహ్ణే తు జారిణీ॥
సాయాహ్నే బహుపత్నీ స్యాత్సంధ్యయోర్వేశ్యతాంవ్రజేత్ ।
పూర్వరాత్రే చిరాయుస్స్యాత్స్త్రీ శీఘ్రేవిధవా భవేత్ ।
నిశాంతే సుఖహీనా స్యాద్దుర్భగా స్వప్నసాధిషు॥

తా. ఉదయకాలమందు రజస్వలయైన స్త్రీకి మిక్కిలి శుభము పూర్వాహ్ణమందైన దివ్యక్షేత్రములు సేవించునది మధ్యాహ్న కాలమునందు పుత్రధనము కలిగినదగును. పగిటి యుత్తర భాగమందైతే వ్యభిచరించును. సాయంకాలమున నైన అనేకమంది మగలు గలిగినది అగును. సాయంప్రాతస్సంధ్యలయందు వెలయాలి తనములు పొందును. పూర్వరాత్రియందు పుష్పవతైన మిక్కిలి ఆయుస్సుగలది అగును. అర్ధరాత్రియునందు వైధవ్యమును పొందును. ఉభయకాల మునందు సౌఖ్యము లేనిదియు యీ చెప్పబడిన సంధ్యకాలముల యందు దౌర్భాగ్యము గలదియు అవును.

తిథి ఫలము

సంతానహీనా ప్రతిపద్దినేచే భవే ద్ద్వితీయ్యేల్ప సుఖాతృతీయే
సమస్త సౌభాగ్యవతీ చతుర్థ్యాం పాపాలయాం భోగవివర్జితాచ
పంచమ్యాం బహుపుత్రభోగ సహితా షష్ట్యాం తుందుర్భాషి
ణీ సప్తమ్యాంధన ధాన్యం భూషణయుతా శౌర్యాన్వితాహ్యష్టమే। దుఃఖార్తానవమే దశమ్యాహ్ని దశమి సౌభాగ్య యుక్తావరా।
శుద్ధారుద్రదినే తథార్కదివసేస్యాద్దూషిణీ సర్వదా।
త్రయోదశ్యాంతు సంతుష్టా భూతాయాం పాపినీ భవేతి।
పూర్ణిమాయాంతు సంపుష్టా చామాయా మల్పభోగినీ॥

తా. పాడ్యమనాడు రజస్వలయైన కన్యక సంతానము లేనిదియు న్ను విదియయందు అల్పసౌఖ్యముగలదిన్ని తదియయందు సకలైశ్వర్యములు కలిగినదియున్ను, చవితినాడు పాపంబులకు స్థానభూతురాలున్ను భోగము లేనిదియున్ను అగును పంచమియందు అనేక పుత్రికా పుత్రులును భోగములును కలదియు అగును. షష్టియందైతే దుష్టవాక్యమును పల్కునదియును సప్తమియందు ధన ధాన్యాభరణంబులతోఁ గూడుకొన్నదియును అష్టమినాడు మిక్కిలి శూరురాలును నవమియం

దు దుఃఖముచే పీడింపబడినదియును దశమియందు సౌభాగ్యవతియు ను శ్రేష్ఠురాలును అగును. ఏకాదశినాడు శుచిర్భూతురాలును ద్వాదశి యందు ఎల్లప్పుడు పతి నాశ్రయించునదియు అగును. త్రయోదశి యందు సంతోషవతియు చతుర్దశినాడు పాపాత్మురాలును పౌర్ణమి యందు బలసినదియు అమావాస్యనాడు స్వల్పభోగము గలది యును అగును

వారఫలము.

రోగిణీ రవి వారేచ సోమ రే పతివ్రతా। దుఃఖితాభౌమ వారే తు బుధే సౌభాగ్య సంయుతా। శ్రీసంయుతా గురోర్వారే పతిభ క్తా భృగోర్దినే॥ మలినా మంద వారే తు రాత్రౌవ పితదైవచ॥

[illegible] పుష్పించిన స్త్రీ వ్యాధి పీడితురాలును, సో మవార[illegible], కుజవారమందు దుఃఖవంతురాలును, బుధవా[illegible] సౌభాగ్యవతియును, గురువారమందు సంపన్నురా లును, శు[illegible]రమందు భర్తయందత్యంత భక్తిగలదనియు, శనివా రము[illegible] అపస్వభావము గలదియును అగును. ఆప్రకారమే రా త్రియందును మలినాత్మురాలని తెలియవలెను.

శుభనక్షత్రములు.

కరాదిపంచోత్తరమూల పూర్వదిష్ణుత్రయాశ్వీజ్య విధీందుభేషు। ఆద్యంరజస్సాఖ్యసుతాయురర్థం సౌభాగ్యవృద్ధిం కురుతేంగనా నామ్॥

తా. హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధ, ఉత్తర, ఉత్త రాషాఢ, ఉత్తరాభాద్ర, మూల, రేవతి, శ్రవణ, ధనిష్ఠా శతభిష, అ శ్విని, పుష్యమి, రోహిణి మృగశీర్షలయందు మొదటి రజోదర్శనము స్త్రీలకు, సౌఖ్యమును సంతానమును, ఆయుష్యమును, ధనమును, ఆరో గ్యమును, సౌభాగ్యవృద్ధిని చేయుచున్నది.

దుష్టనక్షత్రములు

పూర్వాత్రయమెయామ్య భుజంగధిష్ణ్యే తాంబూలతైలం కుసుమం హారిద్రాం। తద్భర్తృసందర్శన మేవనస్యాం తాత్కాలికం శాం తివిధిం ప్రకుర్యాత్ । శాక్రేదమ ఘోశౌ యుతాదితేర్భే సామంధ కీం ద్వ్యవ లేదరి దా॥

తా. పుబ్బ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, భరిణి, ఆశ్లేషా, నక్షత్రములయందును రజస్వలయైన స్త్రీచేత తాంబూలచర్వణమున్ను తైలాభ్యంగమున్ను పుష్పధారణమును, పసుపుపూతయును పెనిమిటి ని జూచుటయును పరిత్యజింపదగినవి యిదియుగాక ఆరజోదర్శన కాలోచితంబైన శాంతి కర్మవిధానమును చేయవలసినది ఆర్ద్ర, మ ఘానక్షత్రములందు రజోవతియైన స్త్రీదుఃఖవతియును, పునర్వసు జ్యే ష్టలవుతే వ్యభిచారిణియగును. కృత్తికానక్షత్రమవుతే దారిద్ర్యము గలదియునగును.

కృత్యకాదిత్య శాక్రేపిమఖే జ్యేష్ఠేరజస్వలా । ఆదిపాదేశు భం ప్రోక్తం పాకస్యామంగళప్రదా॥ ద్విపాదేచేద్విజోదృష్టం పంచవింశతిభోజనమ్॥

తా. కృత్తిక, పునర్వసు ఆర్ద్ర, మఘ, జ్యేష్టనక్షత్రములయందు ప్రథమ పాదమవుతే రజస్వలకు శుభమని పలుకబడినది. మంగళప్రదు రాలగును, రెండవపాదమందు రజస్వలవుతే తచ్ఛాంతి నిమిత్తముగా యిరువదియైదుగురికి షడ్రసోపేతముగాభోజనము పెట్టవలెను మూ డవపాదమందును నాలవపాదమందును శాస్త్రోక్త ప్రకారముగా శాంతిని చేయవలయును.

శుభనక్షత్రఫలము

శ్లో॥ నిష్టావిష్ణుమూలాను నాహ్యాశ్రాస్వాత్యుత్తపంచకమ్ । మృగోత్త రకరత్వష్ట్రశతతారాసుశ్లైదశ । ద్విదైవస్వాతిమూలాశ్వి మైత్రే

ఘుచను తాష్టకమ్ । ప్రాజాపత్యేస్సుతాస్సప్తచాంత్యేచనవ కం భవేత్॥

తా. ధనిష్ఠా, మూల, శ్రవణలయందు రజస్వలయైన స్త్రీకి కొడుకు పుత్రులున్ను మృగశిర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్రలయందున పదిమంది పుత్రులును, విశాఖ స్వాతి, మూల, అశ్విని, అనూరాధలయందు యెనమండ్రు కుమారులును, రోహిణియందు ఏడుగురు పుత్రులును, రేవతియందున తొమ్మండ్రు పుత్రులును, కలుగుదురు. అనగా నాయానక్షత్రములయందు నట్టి సంఖ్యగల కుమారులు పుత్రికలు కల్సి కలుగుదురు.

దుష్టనక్షత్రఫలము.

పూర్వాత్రయేదరిద్రస్యాత్కృత్తికాయాః తుదుర్భగా । ఆర్ద్రాయాం పుత్రనాశిస్స్యాద్భరణ్యాం స్వమృతిర్భవేత్ । మఘాయాం భర్తృనాశస్స్యాత్తార్పే చండాలగామినీ । దరిద్రిణీచ జేష్ఠాయాం రతిహీనాచజాయతే॥

తా. పుబ్బ, పూర్వాషాఢ, పూర్వాభాద్రలయందు రజస్వలయైన స్త్రీ ధనహీనురాలును, కృత్తికయందు దౌర్భాగ్యవతియును, ఆర్ద్రయందు పుత్రసంతానము లేనిదియును, భరణియందు తాను మరణించుటయును, మఘయందు పతివియోగమును, ఆశ్లేషయైన చండాల పురుషులతో విహరించునదియును, జ్యేష్ఠయైన మహాదరిద్రురాలును, సురతవిహీనురాలును అగుచున్నది.

శ్లో. పూర్వాత్రయేభుజంగిశ్లేషాయాంమ్యార్ద్రే చరజస్వలా। ప్రథమాంశే పతిఘ్నీ స్యాద్ద్వితీయేమృతపుత్రకా । తృతీయేతుదరిద్రాస్యాచ్చతుర్థే త్వశుభావహా॥

తా. పుబ్బ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, ఆశ్లేష, భరణీ, యీ నక్షత్రముల ప్రథమపాదమున రజోదర్శనము మొదలు మగనిజంపునది యగును. రెండవపాదమందైతే చనిపోయి పుత్రసంతానము కలది యగును. మూడవపాదమందైతే భాగ్యహీనరాలును నాలవపాదమైతే అమంగళకరురాలును అగును.

౮. దుష్టతిథులు.

శ్లో॥ అమారిక్తాష్టమీషష్ఠీ ద్వాదశీ ప్రతిపత్స్వపి । పరిఘస్యపూర్వార్ధే వ్యతీపాతేచ వైధృతౌ । సంధ్యాసూపప్లవేవిష్ట్యాముశుభంప్రథమార్తవమ్॥

తా. అమావాస్య రిక్తతిథుల యందును ఉభయాష్టమూలయందును ఉభయ షష్ఠులయందును ఉభయద్వాదశులయందును ఉభయ ప్రతిపత్తులయందును, పరిఘనామ యోగము యొక్క పూర్వభాగము నందును వ్యతీపాతనామ యోగమందును వైధృతినామ యోగమందును సంధ్యాకాలములయందును అశనిపాతము మొదలైన యుపద్రవకాలములయందును భద్రావాకరణమునందును స్త్రీయొక్క మొదటి రజస్వల శుభకరముగాదు

ప్రశ్న భాగము.

కృష్ణ చక్రము

రా	సి	ల	సు
కం	రావ	అం	శ్రీ
ఇం	మా	హ	జాం
నార	వి	కై	గు

రా— శుభము	ఇం—శుభము
సీ—దుంఖము	మా—నాశనము
ల—కార్యశిద్ధి	హ—సర్వలాభము
ను—బంధుదర్శనం	జాం—దీర్ఘాయువు
కుం—మరణము	నార—కలహము
రావ—కులముక్షీణించును	వి—లాభము
ఆం—రాజ్యప్రాప్తి	కై—కలహము
భ—కార్యశిద్ధి	గు—బంధుదర్శనము

యీచక్రము చూచుకును పద్ధతి యేలగుననగా:—

పదహారు గవ్వలతో ప్రశ్నతలచుకొని మూడుసార్లు పందేము వేశి తిరుగబడిన గవ్వలసంఖ్యనుకూడి పదహారుచే భాగించగా యెంత శేషం మిగిలితేఅన్నవ వరుసలోని ఫలము చదువుకుని ఆఫలితముని నిర్ధారణ చేసుకొనవలెను.

ఉదా. 8 తిరుగబడినది.

4

12

24 మొత్తం

16)24(1
16

8 యీయెనిమిది శేషంగనుక యెనిమిదవ వరుసలో నున్నది నీవు తలచుకున్నదాని యొక్క ఫలముఅగును యీప్రకారమునీవు తలచినప్రశ్నకు మేలు కీడులు గ్రహించవలెను.

కృష్ణప్రశ్న సమాప్తము.

శివ ప్రశ్న .

		1ఇ	2ఈ	3ఉ
	4 ఋ	ౠ5	6ఌ	7ౡ
8ఎ	9ఏ	10 ఒ	11 ఓ	12ఔ
13అం	14క	15 ఖ	16 గ	17ఘ

శివుడు పార్వతికి చెప్పిన ప్రశ్న ఫలరహస్యములు.

యీ శివప్రశ్న చూచువిధానము.

పైనున్న చక్రముమాదిరిగా ఒకచోట అలికి ముగ్గులుపెట్టి వాటిమధ్య యీచక్రప్రకారము లిఖించి యీశ్వరపార్వతులను మనస్సా ధ్యానించి తనకోరిక మనస్సుయందుతలంచుకొన్నవారై చిన్నబాలిక చేతికిపుష్పమిచ్చి పైచక్రములోని యక్షరములలో నొకయక్షరము ముట్టుకొనునట్లు చేయవలయును తదుపరి ఆఅక్షరములకున్న ఫలముల చూచుకొనవలయును. తలచిన ప్రతిఅక్షరముఫలమునకు ప్రారంభము నందేయుండును అక్షరము లేనిగదులు తాకిన కొన్నిరోజులవరకు నిరీక్షించి మరల ప్రశ్నచూడవలయును.

1 ఇ—దశరథుడు అయోధ్యలో బ్రాహ్మణులకు భోజనంపెట్టు సమయము అన్నపూర్ణాదేవతా వృత్తాంతము.

2 ఈ—దశరథుడు పుత్రులకొరకు అమృతము తెప్పించిన సమయము ఉత్తమము.

3 ఉ—దశరథుడు దేవపూజకై పూజాద్రవ్యాదులు తెప్పించి సమయము వీరభద్రదేవతా మధ్యమము.

4 ఋ—విడువకుండ పుత్రకామేష్టివఘ్నము కాకుండనైనసమయము పైకుంతో దేవతా, వృత్తాంతం.

5 ౠ—విశ్వామిత్రుడు యాగసంరక్షణకై దరశథుని రామలక్ష్మణులబంపుమని యడిగినసమయము, మధ్యమము.

6 ఇ—అయోధ్యలో దశరథుని పాలనమున జను లెల్లరును సుఖముగానున్నసమయము. ఉత్తమము

7 ఈ—దసరధుడు శత్రువు మీఁదికి దండువెడలిన సమయము అగ్నివాంచిత్తముతో చేసినపని మధ్యమమగును.

8 ఎ—రామలక్ష్మణులను విశ్వామిత్రుఁడు యాగసంరక్షణకు బిలుచుకొనిపోయినస్థలము మనస్తాపము

9 ఏ—రామలక్ష్మణులు మారీచ సుబాహులతో యుద్ధము చేసినస్థలము మధ్యమము.

10 ఒ—విశ్వామిత్రుఁడు రామలక్ష్మణులను సిద్ధాశ్రమమునకు తీసుకొనిపోయిన సమయము మధ్యమము.

11 ఓ—భోగసంపత్తి, ధనలాభం మనోవాంఛితము, పుత్రమిత్రసమాగమం ఉత్తమము.

12 ఔ—శ్రీరామపట్టాభిషేకమునకు కైక విఘ్నముచేసినసమయము అధమము.


12 అం—రామస్వామి జనకునియింటనున్న విల్లువిరచి సీతను వివాహము సేసుకున్న సమయము. ఉత్తమము.

14 క—రామలక్ష్మణులు హనుమంతునిపొడగని సుగ్రీవునితో స్నేహము చేసిన చోటు ఉత్తమము.

15 ఖ—సీతాదేవి హనుమంతునిసొడగని శిరోమాణిక్యమిచ్చిన తావు, మధ్యమము.

16 గ—రాముడు విభీషణునికిఅభయమిచ్చినవేళ ఉత్తమము

17 ఘ—రామలక్ష్మణభరతశత్రుఘ్నులు కుశలవులను జూచిన స్థలము. అత్యుత్తమము ఇతి శివప్రశ్నోత్తరము సమాప్తి.



రాశి ప్రశ్న భాగము



తన మనస్సులో ఉద్దేశమును తలచుకొని పక్షీ! పక్షీ! ఫలము సూచింపవే? యని ప్రశ్నించి పైనున్న చక్రములోనియొక బొమ్మను తాకి యాబొమ్మయొక్క సంఖ్యను కేంద్రచక్రములో వ్రాసినసంఖ్యను రెండును కలిపి ద్వాదశ రాశులకును భాగించి శేషమువలననే రాశిలో ఫలమును చూచుకొనవలెను.

౧౬	౧౧	౧౮
౧౭	౧౫	౧౩
౧౨	౧౯	౧౪

కేరళశాస్త్రములో [illegible] తాకిన సంఖ్యకును [illegible] మిగిలిన శేషమువలన యీ పంక్తి [illegible] నై కేరళచక్రమున [illegible]

[illegible]

1	కార్య[illegible]		[illegible]
2	చెడు[illegible]	3	[illegible]
3	ఆ[illegible]		[illegible]
4	విచారి[illegible]		[illegible]

[illegible]

1	జా[illegible]		[illegible]కావలె
2	లా[illegible]		[illegible]ది
3	లా[illegible]		[illegible]న్నాడు
4	లా[illegible]		[illegible]

[illegible]

1	లాభ[illegible]		[illegible] కార్యసాధనము
2	[illegible]		[illegible]ది
3	కష్ట[illegible]		[illegible]
4	జయ[illegible]		[illegible]

[illegible]

1	చింతించ[illegible]		[illegible] దీపము
2	కష్టమున్నది		[illegible]రాండు
3	కాలము[illegible]		[illegible]
4	[illegible]		[illegible]లేదు

[illegible]

1	విచారములేదు		[illegible]సముసన్నుండు

2 తప్పుమాటలాడకు
3 కష్టసాధ్యము
4 లాభమున కష్టము
6 గోడమీదపిల్లి
7 జయముకలుగవచ్చును
8 పాముతో చెల్లాటము

కన్య

1 కష్టీఫలీ
2 ఇప్పుడు కాదు
3 కాలముతప్పుగా నున్నది
4 లాభము లేదు
5 కార్యలాభమగును
6 పూర్ణానుస్వారము
7 యీప్రశ్న చూడకు
8 తలచిన కార్యమగును

తుల

1 నిండుమోసము
2 లాభము
2 తొందరకూడదు
4 అందుబాటులో లేదు
5 కష్టసాధ్యము
6 లాభంలేదు
7 సాహసేలక్ష్మి
8 ఇప్పుడు కాదు

వృశ్చికము

1 వృథాయత్నము లేల
2 దేవుడున్నాడు
3 మాటలతో కానేరదు
4 కష్టమున్నది
5 కండచక్కెర
6 తొందరపడకుము
7 విచారమువలదు
8 లాభించును

ధనస్సు

1 ఆశకుమితి లేదు
2 ఇప్పుడుకలదు
3 జయముకలుగును
4 అనుకూలమైన కాలము
5 అందుబాటులోనున్నది
6 యత్నమేయాటంకము
7 నమ్మినమోసము
8 చేతిలోనమృతము

మకరము

1 కార్యలాభముకల్గును
5 ఇప్పుడు కాదు

2	మెలకువ వలయును	6	ధనమూలమిదంజగత్
3	ఆయాసమేల	7	కండచక్కెర
4	కష్టాంతమందుసుఖము	8	వెఱ్ఱిప్రయత్నమేల

కుంభము

1	లాభమున్నది	5	సందియమువలదు
2	మోసమున్నది	6	లాభమున్నది
3	కండచక్కెర	7	అడ్డముండదు
4	ముందుకష్టములున్నవి	8	భయముడుగుము

మీనము

1	లాభమున్నటులలేదు	5	జయముతప్పకకలుగును
2	కార్యసిద్ధికలుగును	6	దేవుడేగలడు
3	పట్టువలయున్నదా	7	అడ్డముండదు
4	వృధావిచారమేల	8	భయముడుగుము

కేరళము సమాప్తము.

సహదేవశాస్త్రము.

111	112	113	114	121	122	123	124
131	132	133	134	141	142	143	144
211	212	213	214	221	222	223	224
231	232	233	234	241	242	243	244
311	312	313	314	321	322	323	324
331	332	333	334	341	342	343	344
411	412	413	414	421	422	423	424
431	432	433	434	441	442	443	444

యూపు[illegible] తెలియకోరి నవారు ఒక్కచోట [illegible] వ్రాసి యిందువినాయకు [illegible] మొదల చుకొని ఒక బాలి[illegible] అం కెలలో నొకదాని [illegible] ఏ అంకెతాకె నో యాయంకెకు [illegible] కోవలయును.

111—[illegible] మది నను మానింపకుమునకు [illegible]

112—[illegible] హానికలుగుచున్నది. [illegible] ఫలముకలుగగలదు.

113 — [illegible] నీ మదినున్న వ్యాకులముపోవును.

114—నీ[illegible] ఒక స్నేహితునివలన లాభించును. [illegible] మిక్కిలకుంచిననము లురాగలవు.

121—నీ[illegible] వలన కార్య లాభమగును. [illegible] చేకూరును

122—నీ[illegible] ఫలింపకుడు [illegible] తెత్తుకొనిపో యిన ధనముకూడ లభించును [illegible] వృద్ధినొందగలరు.

123—నీ[illegible] నీ ప్రవర్తన కనహ్యపడి బంధులె విరోధులై [illegible] నీ [illegible] దిద్దుకొనిన కార్యలాభము చేకూరగలదు

124—నీ [illegible] నీ శత్రువులు నశింతురు పుత్రలాభ[illegible] పొందగలరు.

131— నీవ్వుతలచిన నొకగొప్పకార్య మొకటియున్నదానితోడు ఫలిత గలుగ గలదు

132.— నీవు తలంచినకార్యము జరుగదు. ఆకార్యసాధనకై యత్నించి ధనకష్టమును పొందగలవు. నీకు కావలసినవారలై శత్రువులై యుండిరి.

133—నీవుతలంచిన పని నెఱవేరును ఒక పెద్దమనిషి సహాయము లభించును, శత్రువులు నశించిపోదురు, కులదేవతను పూజింపుము మిక్కిలి శుభము కలుగును

134—నీవుతలచిన కార్యమగును పుత్రలాభము ధనలాభము కలుగును.

141— శత్రుమిత్రులను భేదములేక యెల్లరును నీకు మేలో నర్తురు కార్యమందు జయమగును, ధైర్యమును పోనాడకుము.

142—ధనలాభము కలుగును, నీవొక దుష్టుని నమ్మితివి, వాని స్నేహంబువదలిన నీకు లాభముకలుగును, కార్యసిద్ధికై అలమ్మ వారిని పూజింపుము.

143—ధర్మ మార్గమును వర్తించు హితునివలననీవు తలచిన కార్యమగును. దేవునికొల్చిన సుఖములు బడయగలవు.

144—నీవుతలంచిన కార్యమెట్టులో కొనసాగగలదు. వ్యాపారము వృద్ధి కాగలదు ఉద్యోగము కలుగును.

211—నీకోరికలు ఫలించును కుటుంబవృద్ధియగును పుత్రలాభముకలుగును గ్రామాంతరము కేగుటకు ప్రయత్నిస్తివి, 45 రోజుల వరకూ అది ప్రాప్తించదు.

222—నీమనోతొట్రుపాటు తీరును ధనముకల్గును పుత్రులు కల్గుదురు తనుస్థానమునుంచి కొన్ని రోజులలో రాహువు పోవును.

213—ధనముకల్గును, పోయినడబ్బువచ్చును, నిన్ను పాడుచేయుటకు ఒకడు వేచియున్నాడు వానినినమ్మవలదు సంతోషము కల్గును.

214 —నీకష్టదినములుపోయినవి 7 రోజులుఅయినతరువాత నీకుపరమసుఖముగల్గును.

211—నీవేపనినితలచిన జరుగదు తలచిన కార్యములన్నియు నపజయముకలుగును. నె రోజులుపోయిన మంచిదగును.

222—నీవుతలంచినకార్యమంత పాడగును నీమదిలోనిపాడు తలంపులు విడిచిన మంచిదగును.

223—నీవుతలంచినకార్యము సరిగా నెరవేరును, ధనకార్యలాభములుకల్గును.

224—నీవు అనుకున్నపని విధిగానెగ్గును. నీవొకనికిచేయదలచినపని ఆలోచించి చేయుము.

231 -- నీవుతలచుకార్యము జయమగును. భయమొందక కొన్నిరోజులు వేచియుండుము.

232—నీకష్టములు తొలగిపోయినవి. తలచినకార్యములో లాభముకల్గును.

233—నీమనస్సు దుఃఖముతోనున్నది. స్నేహితుడు పాడుచేయ తలచుచున్నాడు. వానిని వదలిన సుఖములువేగముగా కలుగగలవు.

234—శత్రువులునాశనమగుదురు ధనమురాగలదు. నీకష్టములుతీరును

241—నీకు చెరుపుచేయువాడున్నాడు వానిని విడువుము సుఖముచేకూరగలదు.

242—నీమనసునందు విచారముతీరును. నీవుచేయదలచినకార్యమును బాగుగాఆలోచించిచేయుము.

243—పుత్రలాభముకల్గును. దేహసౌఖ్యము నౌఖరీకూడ కలుగగలవు. ధైర్యమువిడువకయత్నింపుము.

245—ఒకనినిహితునిగా నెంచియున్నావు, వానిని వదలిన మొదల సుఖముచేకూరగలదు.

311—నీకులదేవత నారాధించిన నీకష్టములన్నియు దీరగలవు నీమనస్సులో కోర్కె నెరవేరగలదు.

312—నీమనోవిచారమంతయు తీరగలదు నీకుత్వరలో పుత్రలాభంకలుగనున్నది. నీకున్నవ్యాధిమానును నీవుతలంచినవితీరును అధైర్యపడకు.

313—ధనము సంపాదింపనెంచినావు, అదినెరవేరును, సంశయంలేదు. దేవునిసహాయంకలదు.

314—నీవుతలచిన పనిఅవును సంపదకల్గు ధర్మమును విడువకు శుభమగును.

321—నీవుతలచినకార్యము జయమగును కాని నెలరోజులాగును.

322—నీవుతలంచినపని బాగాజరుగును, లాభముండును

323—శత్రులు నాశనమగుదురు, కార్యలాభముకలదు.

324—నీధర్మప్రవర్తనవల్ల నీశత్రువు నాశమాయెను ధర్మంచేడనియెడల ఎల్లపనులు జయమగును.

331—కార్యలాభము కలుగగలదు, కుటుంబవృద్ధి కాగలదు. నీభార్యసహాయమున జయమగును

332—నీవు తలచుకొన్నపని కాదు నీవుతలచిన కార్యములు చేసిన నష్టముకలుగును. నీస్నేహితుడే శత్రువు. వానినినమ్మకు.

333—పుత్రలాభముకలుగును కార్యసాఫల్యముకూడ కలుగును.

334—ధనముసమకూరు, అధైర్యపడకు.

341—భయమునొందకుము లాభముకల్గును శుభముకలుగును

342—నీకష్టములుదీరును రెండునెలలపోయిన లాభముకలుగును.

343—కష్టకాలము నిన్నువిడువలేదు 5 నెలలు యింకా కష్ట మున్నది. తరువాత జయము.

344—నీకష్టదినంబులు తొలగిపోయినవి. అయినను ఇతరులతో వివాదనొందక జయమగును

411—నీవుతలచినపని ఇప్పుడు నెగ్గదు దైవారాధన చేయుము ఫలము లోకవేళకలిగిన కలుగవచ్చును.

412—నీవు తలచినపని కొన్నిరోజులలో యీడేరును. ఫలము కొరకు దేవుని కొలువుము.

413—ధనము ఎక్కువ కూడబెట్టనెంచినావు. ఒక స్త్రీవలన ధనముకొంచము రాగలదు మంచిస్నేహితుడు లభించును వానివల్ల నీ కోర్కెను తీరును.

414—నీ కష్ట దినములు గడచినవి నీవు తలచినపని నెలపైని అగును. దేవుని నారాధింపుము.

421—చెయిజారిన సొమ్ము కూడివచ్చును. నీకోరిక సిద్ధించును పుత్రుడు కలుగును.

422—నీకష్టకాలముగడిచినది నీవుపట్టినదిబంగారమగును. లాభించును భయమునొందవలసినపనిలేదు.

423—నీవుతలచు పనులెల్లలాభించును భయమువలదు.

424—కార్యలాభ మికముందుకలుగును, ఇప్పుడు నీవుతలచిన పనిజరుగదు, ఇప్పుడు కష్టకాలమువచ్చినది. ముందుజయముగలుగును.

431—నీవుతలచినకార్యమగును గ్రహస్థితిబాగావున్నది లాభముగలుగును.

432—నీవుతలపెట్టినకార్యముఫలించును సందేహపడక చేయుము

43[illegible]—వ్యాపారవృద్ధికలుగును లాభము[illegible] కుటుంబము వృద్ధియగును.

434—నీవుతలచినపని జరిగిపోరును, ఇంతటనుండిసుఖముగాజీవింతువు.

441—యింతలోలాభము లేదు. 2సం॥రములపై నిలాభముకలదు

442—నీశరీరమున కొంచెం వ్యాధివున్నది అయినను భయము లేదు దేవుడునిన్ను కాపాడును లాభముకలుగగలదు.

443—నీవుతలచినకార్యము నెలలోజరుగదు. నష్టమున్నది.

444—నీవుతలచిన కార్యములందు జయముకలుగును, మున్ను చేయప్రారంభించి విడిచిన కార్యము సాధింపయత్నించుము. సుఖము కలుగగలదు.

ఇతి మహాదేవప్రశ్న ఫలము సమాప్తము.

——):o:(——

కౌతుక భాగము

ఇంగ్లీషు తారీఖు చెప్పితే నాటివారమును తెలియుసాధనము

తమవయోగమగు మాసధ్రువము॥

1 జనవరి	5 జూలైకి
2 ఫిబ్రవరికి	1 అగష్టుకు
2 మార్చికి	4 సెప్టెంబరుకు
5 ఏప్రియల్కు	6 అక్టోబర్కు
7 మేయికి	2 నవంబరుకు
3 జూనుకు	4 డిశంబరుకు

ఇక సంవత్సర ధ్రువసాధనము.

ఇంగ్లీషుశకములో 1800 తీసివేసి ఆశేషమును రెండుప్రతులుగానుంచి యొందొకప్రతిని 4 చే భాగించగా వచ్చినలబ్ధము మాత్రము రెండవప్రతితోగూడి మరి 4 కూడాకల్పి 7 చే భాగింపగా మిగిలిన శేషము ఇంగ్లీషుసంవత్సరధ్రువమని యెరుగునది. యీరీతిగ సంవత్సర

ధ్రువమును సాధించి యుంచుకు నిదానిలో తనకు ఏఇంగ్లీషునెలలోని వారముకావలయునో ఆనెలకుపైన వ్రాసిన ప్ర॥ మాసధ్రువమును కలి యుగూడి అందులో ఆనెలలో తనయిష్టతారీఖుసంఖ్యాకూడి ఆమొత్త మును 7 చేభాగించగా శేషము ఆదివారాదిగా నాటివారమువచ్చు ను ఒకవేళ ఆసంవత్సరము లీపుసంవత్సరమైనయెడల ఆయేడు జనవరి మొదలు ఫిబ్రేవరినెలాఖరువరకు మామూలుపైరీతిగా సాధించగా వచ్చినవారము ఒకటితగ్గించి మరిచెప్పచుండవలయును మార్చి1వ తే దినుంచి మామూలుగానే చెప్పచుండవలయును.

లీపుసంవత్సరమనగా ఇంగ్లీషుశకమును 4 చే భాగింపగా శేష ము (0) సున్న వచ్చినయెడల ఆసంవత్సరము లీపుసంవత్సరమని యె రుంగునది ఇంగ్లీషుశకము 1900 అయినపుడుమాత్రము లీపుసంవత్సర ము కాదు ఇంగ్లీషు తారీఖు చెప్పిన తెనుగుతారీఖు తెలియుటకు సాధ నము.

దీనికి ఖాగ్న తెష్టకమనియు మాసపదకములనియును రెండు సాధనములు సాధించియుంచుకోదగినది అందు——

1 ఖాగ్నితష్టకమనగా పూర్వము 75 వ పేజీలో గతాబ్దేషు త్రిభాజ్యంచ అను శ్లోకరీతిగా చేసికొనవలయును.

మా స ప ద క మ న గా

ఏప్రిల్కు	45	అక్టోబరుకు	175
మేయికి	0	నవంబరుకు	207
జూనుకు	51	డిశంబరుకు	237
జూలైకి	82	జనవరికి	269
ఆగష్టుకు	113	ఫిబ్రేవరికి	300
శెప్టెంబరుకు	145	మార్చికి	329

యిదియటుండనిచ్చి ముందుగా యీ ఇంగ్లీషుసంవత్సరములను బట్టి అప్పటికితెనుగుసంవత్సరమేనో తెలియ జేయబడుచున్నది అప్పటి

నైన ఇగ్లీషుశకములో 1800 తీసివేయగా నున్న శేషములో మరల 6తీసివేశి ఆ శేషమును 60 చే భాగింపగా శేషమెంతయుండునో ప్రభవాదిఅన్నవవర్తమానసంవత్సరమని తెలియవలెను. ఇంగ్లీషుశకమును వుంచుకొనునపుడు ఆసంవత్సరపు మెయి నెలాఖరుకు అయిన యింగ్లీషు శకమును బెట్టుకొనవలెను యీరీతిగా తెనుగు సంవత్సరము తెలిసి పిమ్మట ఇగ్లీషుతారీఖునాటికి తెలుగునెలతిధిని తెలియవలయును. కనుక

ఇంగ్లీషునెలలో నే యింగ్లీషుతారీఖు చెప్పతారో ఆయింగ్లీషు నెలకు పైనిచెప్పబడిన మాసపదకమునువుంచుకొని అందులో ఆవర్తమానమాసములోని తరీఖుసంఖ్యకూడి అందులోఖాగ్ని తప్టకమును దానింగూడకలిపి ఆమొత్తమును 30 చేత భాగింపగావచ్చిన లబ్దము యెంతయగునో ఆసంవత్సరచైత్రాదిగ అన్నినెలలు గతమై శేషము యెంతయుండునో అతర్వాయి తెలుగునెలలోశుక్ల ప్రతిపత్తిమొదలు అన్నివవర్తమాన తిధియని తెలిసేది ఒకవేళఆసంవత్సరములో ఆమాసములలోపల అధికమాసంవస్తె ఆయధికమాసశహితముగాలెక్కించి మరిచెప్పవలెను.

1 లేక 2 తిధులు హెచ్చుతగ్గుగా వచ్చునెడల వారమునుష్టము జేసుకుని వారమునుబట్టి సరిచూచి తిధులను జేయువలయును ఇంక తెలుగుసంవత్సర, మాస, తిధి, వారములం జెప్పినయెడల అప్పటి ఇాగ్లీషుసంవత్సర, మాస తారీఖులం దెలుసుకొను సాధనమెట్లన.

ముందు అప్పటిఇంగ్లీషు సంవత్సరము తెలియవలసియున్నది గను కపూర్వము 7వ పేజీమొదట చెప్పినరీతిని శాలివాహన శకముంజేసి కొనిఅందులో 78 నిగూడగానదిఆసంవత్సరంశిశం బరునెలాఖరువరకూ అయినఇంగ్లీషు శకమగును ఆపిమ్మట అందులో 1 కూడితే ఆవయి ఇగ్లీషుశకాబ్ద సంఖ్య యగును.

ఇక తారీఖుసాధనము.

తెనుగుసంవత్సరములో నేమాసము యేతిథినాటికి అడిగెదరో అంతవరకును చైత్రాదిగతించిన నెలలను 30 చే గుణించి అందులో ఆవర్తమానమాసములో శుద్ధ1 మొదలు వర్తమానతిథిసహా యెన్నవతిథి యగునో అంతసంఖ్యను కూడి అందులో అనెలకు లోపల అధిక మాసము పడినయెడల ఆనెలతాలూకు తిథులు 30 న్నికూడా కూడిఆమొత్తములో వెనుకటిఖాగ్ని తష్టక శేషమును దీసివేసి వెనుకచెప్పబడిన పాణామాన పదసంఖ్యలలోనే సంఖ్యమిక్కిలి సమీపముగ పోదగియుండునో ఆసంఖ్యను తీసివేయగా శేషమెంతయుండునో అన్నివ దేదియగును ఆపోయినసంఖ్యయే నెలతాలూకు అగునో అది ఆనెలయనియు తెలిసేది, ఇక్కడికి ఇంగ్లీషు సంవత్సరమాన తారీఖులు తెలిసినవి, తారీఖుకు వెనుకటిరీతిగా వారము సాధించిచూడగా ఆనాటివారముకు సరిగానుండెనేని యాతారీఖేయని చెప్పునది, ఒకవేళ 1-2 వారములు హెచ్చువస్తే తారీఖులో తీసివేసేది, 1-2 వారములు తక్కువవచ్చిన తారీఖులలో కూడేది యీలాగునుచూచితే స్ఫుటమగును.

కౌతుకభాగము సమాప్తము.

సాముద్రికశాస్త్రము.

విష్ణుభక్తుడైన ప్రహ్లాదుడు చెప్పిన సాముద్రికశాస్త్రమును తెలిసినవాడు మనుష్యులయొక్క లక్షణములను తెలియగలడు.

ఆకారము బాగావుండడము అవయవములు కొల్తకుసరిగా వుండడము దేహమునందు కనుపించెడిరేఖలబట్టి స్త్రీపురుషలక్షణములను ప్రమాణానుసారముగా ఆలోచించి భూతభవిష్య ద్వర్తమాన ఫలములను తెలియవలెను.

అంగసాముద్రికము, హస్తసాముద్రికము, స్త్రీసాముద్రికము అని మూడురీతులుగానున్నవి. ఇందులో అధికగ్రంధవిస్తారములేకుండా పూర్తిగాఅన్నియు సూక్ష్మముగా తెలియవ్రాయుచున్నాను.

కాలిబొటనవ్రేలినుంచి తలవరకుకొల్చి ఆసూత్రము వానిమేడుజానలువుంటే మంచిది. లేక వానిముఖమునకు సరిగావుండినను మంచిదే దాని అర్ధకొలతకు పొక్కిలిసరిగావుంటే సమదేహము ఊర్ధ్వకాయము హెచ్చితే సౌఖ్యముకలవాడు, అధఃకాయముపొడుగుగానుంటే వేగిరమునడువగలడు బొడ్డునుంచి హృదయముకు, రొమ్మునుంచి ముక్కుకొనకును వున్నంత స్తనముల అంతరాళ ముండవలయు శిరస్సుయొక్క చుట్టుకొల్తదాని రెండింతలు భుజముల అంతరాళ సూత్రమంత గొంతుయొక్క కొల్తయుండవలెను భుజములు మోకాలు వరకు వుండవలెను. కర్ణాంతముగా నేత్రములుండవలెను కనుబొమ్మల స్థలము విస్తారముగానుండవలెను. జానెడు పొడవు పాదములను 10 అంగుళములు లింగమును, యీలక్షణములుగల పురుషుడుత్తమ బుద్ధి, భాగ్యశౌర్యపరాక్రమముకలవాడు, ముఖమునందు గీతలుపొడవుగాను, అడ్డముగా చాలావుంటె శరీరముకల్గి బహుకాలము జీవించును లింగము 6 అంగుళములువుండి మోటుగానుంటె భోగశాలి 12 అంగుళములు పొడుగువుంటె దరిద్రుడు. దప్పముగానుంటె బలిష్టుడు. నరములు విస్తారముగానుంటె జ్ఞానవంతుడు, పండ్లువరుస సన్నముగానుంటె భోజనసౌఖ్యము కలుగును. నాలుక పల్చగానుంటె వక్తృత్వము కలుగును.

అంగసాముద్రికము.

చేతులు, కండ్లు. దవడ, ముక్కు, వక్షస్థలము విస్తారముగానుండెడివాడు ధనవంతుడు. గొంతుక, పొత్తికడుపు, నడుము, పొట్టికాళ్ళు ఇవి పొట్టిగా నుండెడివాడు పూజ్యుడు.

వేళ్ళు, కప్పలు, రేఖలు, వెంట్రుకలు, కండ్లు, గోరులు, చర్మము ఇవి పల్చగానుండిన దీర్ఘాయుష్మంతుడును.

అరికాలు, అరిచెయ్యి, నేత్రాంతము, గోరులు, దవడలు, నాలుక, పెదవి, ఇవి యెర్రగానుంటే లక్ష్మీవంతుడు,

గొప్ప బట్టతల వెంట్రుకలులేని ముఖము పొడవైనముక్కు చెవులును కలిగిన శూరుడై పండితుడై ఉదారభోగిగా నుండును.

అరచెయ్యి, అరకాలు, మృదువుగానున్న ఐశ్వర్యము జాగ్రత్త ధనముకలవాడు అగును.

వ్రేళ్ళుపొడుగును, సమమైనచీలమండలు, చెమటలేనిపాదములును, కలిగిన ధనము రాజపూజ్యత కలుగును,

చేటవలె వెడల్పుగల చెవులును, పొడవైన కాళ్ళును, సందులు వేళ్లమధ్యనువున్న కృశించిన దేహమున్ను, దరిద్రుడున్ను అగును.

అండములు సమముగానున్న ఆయుష్మంతుడై సుఖించును. తక్కువగానున్న ప్రభువగును.

వక్రమైన సేవకుడగును, చర్మమాత్రమైన సంపున్నుడగును.

కడుపుమీద మడత 1 వున్న శస్త్రమువలన గాయముతగులును 2మడతలున్న స్త్రీలను గెల్చును 3వున్న భోగవంతుడగును 4వున్న పరాక్రమశాలి అగును. ప్రక్కయెముక కనబడక నేవున్న భోగవంతుడగును

చేతిమణికట్టున మూడుతీగలున్న హస్తభూషణముగలవాడు 2 వుండిన సాధారణవంతుడు 1 వుంటె భిక్షుకుడగును.

2 2 పండ్లుండిన భోగవంతుడు 30కి తక్కువయైన దరిద్రుడు దేహమునందు వెంట్రుకలు లేకయున్న కపటి బహువెంట్రుకలున్న జ్ఞానవంతుడు.

గచ్ఛకాయవలె కండ్లుండిన ధనహీనుడు.

ముఖమందు 1 అడ్డగీతవుంటె 20 సం॥ ఆయుస్సు 2 వుంటె 40 సం త్సరములు 3 వుంటె 60 సం॥రములు 4 వుంటె 80 సం॥ 5 వుంటె పూర్ణాయుస్సు

20 సం॥రములకుమీద వెంట్రుకలనుడి పెట్టితె వేగమే మరణించును. 30కి పైగాపుట్టితె బహుకాలము బ్రతుకును.

ఒకరోమకూపమునకు ఒక వెంట్రుక మొలచిన దొరయగును 2 పుట్టిన ధనికుడు. యింకా యెక్కువపుట్టినదిదరిద్రుడగును

స్త్రీ సాముద్రికలక్షణములు.

స్త్రీ నడిచె కాలమందు నిశ్శబ్దమైన అరికాలు పూర్ణముగా భూమికితగులక వుంటె జారిణి ఆ స్త్రీ వైధవ్యముకూడాపొందును. భూమి అదిరేలానడిచే స్త్రీ దరిద్రునికి భార్యయగును

అతినీలమైన వెంట్రుకలు కృశించిన శరీరముకలది దాసియగును.

కాలివేళ్లు వంకరగలిగిన స్త్రీ గొడ్రాలగును.

భగము ముఖము విశాలమైనది పతిని పతియింటివారిని అవమానపరచును.


పిరుదుమీదనుడియుంటె సంతానములేదు ముఖమందు నుడియుంటె వెధవయగును.

సమమయిన స్తనములుగలది భాగ్యవంతురాలగును కృశించిన కడుపుగలది సుఖవంతురాలగును దర్పమైనజంఘలు సన్నమిముఖమును గలది పుత్రపౌత్రులు కలిగి సుఖవంతురాలగును.

చిరునవ్వును చంచలమైన నేత్రములును చమత్కారపుమాటలును అతిలజ్జయును గల స్త్రీ జారిణియగును.

చెవులు మెత్తగానుండిన రత్నఖచిత ఆభరణములును గట్టిగానుండిన బంగారుసొమ్ములును చేయిసన్నముగానుండిన కంకణములును రొమ్మువిశాలముగానుండిన కంఠాభరణములును ధరించును. అట్లుగా విపరీతముగా నుండిన దరిద్రురాలగును.

హస్తసాముద్రికము



5 వేళ్ళయందే లోపమును లేక సరిగానుండు చెయ్యి శ్రేష్ట మైనది అట్టిది పురుషులకు కుడిచేయియున్ను స్త్రీలకు యెడమచేయి యున్ను చూడదగినది

పురుష రేఖ స్త్రీ రేఖ ఆయుష్య రేఖ ధన రేఖ యీనాలుగు రేఖలు అరచేయియందు స్పష్టముగను పూర్ణముగను చూడవలశినది.
కొన్ని రేఖలు పుట్టినది మొదలు స్వాభావికముగానుండీ కొన్ని దినములు గడచినపిమ్మట పోవుచున్నవి కొన్ని మధ్యలోపుట్టి జీవముండువరకును వుండుచున్నవి.

ఏపురుషునియొక్క హస్తమందు మత్స్యాకారముగు రేఖయుం డునో వాడు పుణ్యాత్ముడగును. ద్రవ్యవంతుడు పురుషసంతతి గల వాడు అగును. స్త్రీ కుడిచెయ్యియొక్క రేఖఫలము పెనిమిటి ఫలిం చును. పురుషుని యెడమచేతి రేఖఫలము భార్యకు ఫలించును.

పురుషుని హస్తమందు పొడుగుగల రేఖ నడిమివేలియొక్క మొదలును చేరియుండిన పుత్రపౌత్రులను పొంది ధనవంతుడై సుఖ ముగా నుండును

అరచేతియందు పొడుగుగల రేఖ తర్జనీవ్రేలియొక్క మొదలును చేరియుండిన వుద్యోగము వ్యవసాయములనుంచి ధనాగమము కలదు

ఏపురుషునియొక్క అరచేతిలో చిటికినవ్రేలు మొదటికి తగులు నట్లుపొడుగురేఖ యున్నదో వాడు పరస్త్రలయందు ఆయుష్మంతుడు. గానుండును. ఆయు రేఖ నడిమివ్రేలి మొదలువరకు వచ్చియుండిన 75 సం॥ రములు ఆయుస్సు కలుగును

సాముద్రిక శాస్త్రము సమాప్తము.

